రాజ్ విహార్ దగ్గర జరుగుతున్న అభివృద్ధి పని

చైతన్యం నింపిన సాంస్కృతిక సంబరాలు

- ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో ఉత్సాహం నింపిన డప్పుల దరువు, అభ్యుదయ గేయాలు
- ఆలోచింపజేసిన గురజాడ నాటిక

జ్ఞాపికలు అందజేస్తున్న నాయకులు

సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న కళాకారులు

ప్రజాశక్తి - కర్నూలు క్రైమ్

కర్నూలు నగరంలో ఈనెల 15, 16, 17న నిర్వహించనున్న ఏఐకెఎస్ జాతీయ కౌన్సిల్ సమావేశాల నేపథ్యంలో ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో నిర్వహించిన సాంస్కృతిక సంబరాలు ఉత్సాహం నింపాయి. మంగళవారం సాయంత్రం స్థానిక పాత బస్టాండ్ సమీపంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద సంబరాలు అద్భుతం ఉత్సాహభరితంగా సాగాయి. ఈ సందర్భంగా కళాకారులు, యువత ఆలపించిన గీతాలు ప్రజలను ఆలోచింపజేశాయి. రైతులు పాడిన పాటలు ప్రజల్లో చైతన్యాన్ని నింపాయి. ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు ఎంపి.బసవరాజు, కార్యదర్శి నాగరాజు, నాయకులు లోకేష్, చిట్టి, ఏలియా, నాగ సుంకన్న, నాగస్వాములు, సుబ్బరాయుడు, బజారన్న, లక్ష్మి ఉన్నారు.

రైతు వెన్ను విరుస్తున్న పాలకులు
- ఆహ్వాన సంఘం గౌరవాధ్యక్షులు తిక్కారెడ్డి

దేశానికి వెన్నెముక రైతన్న అని, అలాంటి రైతు వెన్నును పాలకులు విరిచేశారని ఆహ్వాన సంఘం గౌరవాధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి తెలిపారు. ఈ సంబరాలకు ముఖ్య అతిథులుగా ఏఐకెఎస్ జాతీయ కౌన్సిల్ సమావేశాల ఆహ్వాన సంఘం గౌరవాధ్యక్షులు తిక్కారెడ్డి, చీఫ్ పాట్రన్ ప్రముఖ గ్యాస్ట్రో ఎంటరాలజిస్టు డాక్టర్ బి.శంకర్ శర్మ, కెవిఎస్ఆర్ విద్యాసంస్థల అధినేత కెవి.సుబ్బారెడ్డి అతిథులుగా హాజరయ్యారు. తిక్కారెడ్డి మాట్లాడుతూ... వ్యవసాయ దేశంలో లాటరీగా మారిందన్నారు. రైతులను ప్రభుత్వాలు ఆదుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. జిల్లాలో ఆర్‌డిఎస్, గుండ్రేవుల అలుగు రిజర్వాయర్లను సాధించుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఈ సమావేశాలు ఉపయోగపడాలని కోరారు. డాక్టర్ శంకర్ శర్మ మాట్లాడుతూ... దేశవ్యాప్తంగా రైతులు ఒక రకమైన సమస్యను ఎదుర్కొంటున్నారన్నారు. పాలకులు ఏమాత్రం వారి సమస్యలను పట్టించుకోవడం లేదని, రైతు సంఘం మాత్రమే వారి సమస్యలను ప్రతిబింబించేలా పోరాటాలను నిర్వహిస్తోందని తెలిపారు. రైతు నల్లచట్టాలను రద్దు చేసే విషయంలో మహోత్తర రైతాంగ పోరాట స్ఫూర్తి అభినందనీయమన్నారు. డాక్టర్ కెవి.సుబ్బారెడ్డి మాట్లాడుతూ... సంపాదించే రూ.కోట్ల నోట్లను ఏమాత్రం తినలేమని, తిండి మాత్రమే తినగలిగనదని తెలిపారు. దాన్ని నోటికి అందించేది కేవలం రైతుల శ్రమే అన్నారు. దేశ మట్టిని నీటిని పర్యావరణాన్ని కాపాడుకోవాలని తెలిపారు. మనిషి వచ్చే పోయేది నేల నుంచేనని, అలాంటి నేలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని చెప్పారు. ఉపాధిని కల్పించే ప్రభుత్వం కావాలన్నారు. రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామకృష్ణ ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా అతిథులను రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కె.ప్రభాకర్ రెడ్డి, సుందరయ్య విజ్ఞాన కేంద్రం చైర్మన్ శేషయ్య, రైతు సంఘం నాయకులు రాజశేఖర్, ఉపాధ్యక్షులు రామాంజనేయులు జ్ఞాపికలను అందజేశారు.

బిల్లులు రాక.. పనులు సాగక...

- బిల్లుల కోసం కాంట్రాక్టర్ల ఎదురుచూపులు
- పనులెట్లా చేయాలని ఆవేదన

ప్రజాశక్తి - కర్నూలు కార్పొరేషన్

బిల్లులు రాక పనులు సాగడం లేదు. కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో బిల్లుల కోసం కాంట్రాక్టర్లకు ఎదురుచూపులు తప్పడం లేదు. పనులు ఎట్లా చేయాలని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు...

కర్నూలు నగరపాలక సంస్థ పరిధిలో పనిచేస్తున్న 127 అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లులు రూ.41 కోట్లు పెండింగ్‌లో ఉండడంతో కాంట్రాక్టర్లు తిండలేకపోతున్నారు. బిల్లులు రాకపోవడంతో పనులు నిలిచిపోయాయి. నగరంలో జరుగుతున్న కొట్టది పనులకు గతంలో 60 మంది కాంట్రాక్టర్లు పనిచేసేవారు. అయితే బిల్లు రాకపోవడంతో రెగ్యులర్‌గా 15 మంది మాత్రమే పనిచేస్తున్నారు. ఒక్కొక్క కాంట్రాక్టర్‌కు రూ.60 లక్షల నుండి రూ.1.30 కోట్ల వరకు బిల్లులు పెండింగ్ ఉన్నట్లు సమాచారం. కర్నూల్ నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో సీసీ రోడ్లు, డ్రైన్లు, కల్వర్టులు, పార్కులు, డివైడర్లు, ఫుట్ పాత్‌లు, స్టేడియంలు ఉన్నాయి. ఈ పనులకు ముడి సరుకులుగా సిమెంటు, కంకర, ఇసుక, కడ్డీలు, యంత్రాలు ముఖ్యంగా కావాల్సి ఉంటుంది. అన్ని పెట్టుబడి పనులు చేసే కాంట్రాక్టర్లకు ఎప్పటికప్పుడు బిల్లులు వస్తే డబ్బులు రొటేషన్ అయి ఎలాంటి ఇబ్బందులు ఉండవు. బిల్లులు రాకపోవడంతో సిమెంటు, ఇసుక, కంకర, కడ్డీలు, ఇచ్చేవారు బిల్లు వచ్చినప్పుడు ఇస్తామంటే నిబంధ వారు ఉన్న వారం వారం పనిచేసే కూలీలకు మాత్రం తప్పనిసరిగా వారి కూలీ ఇవ్వాల్సిందే. గతంలో అప్పులు చేసి బిల్లులు రాక కాంట్రాక్టర్లు తమ స్థలాలు, పొలాలు అమ్ముకున్న రోజులు కూడా ఉన్నాయి. గతంలో పని చేస్తే వెంటనే బిల్లులు చేసి చెక్కులు రాసి ఇచ్చేవారు. ప్రస్తుత పరిస్థితుల్లో మారాయి బిల్లులు చేసి ప్రభుత్వ ఖాతా అయిన సిఎఫ్ఎంఎస్‌లో వేస్తారు. ప్రస్తుతం మంజూరు చేసే బిల్లులు వేస్తే నేరుగా కాంట్రాక్టర్ల ఖాతాలో పడతాయి. బిల్లులు చేయాలంటే కిందిస్థాయి నుండి పై స్థాయి వరకు మామూలు ఇచ్చుకోవాల్సిందే. మామూలు ఇచ్చుకోవాలంటే పనుల్లో నాణ్యత లేకుండా చేయాల్సిన పరిస్థితులు నెలకొంటున్నాయి. నాణ్యత లోపాలతో పనులు పూర్తికాకముందే పాడయిన సంఘటనలు కూడా ఉన్నాయి. పనులు చేసి బిల్లుల కోసం కార్యాలయం చుట్టూ అధికారుల చుట్టూ చెప్పులు అరిగేలా తిరగాల్సిన పరిస్థితి ఉంది. బిల్లుల కోసం పున్నమి చంద్రుడిలా ఎదురు చూడాల్సిన పరిస్థితి ఉంది. కర్నూల్ నగరంలో 52 వార్డులు ఉంటే అన్ని వార్డుల్లో పనులు జరగడం లేదు. డబ్బులు మిగిలే ప్రాంతాల్లో మాత్రమే కాంట్రాక్టర్లు పనిచేస్తున్నారు. దీనితో కార్పొరేటర్లు తమ వార్డుల్లో కూడా పనిచేయాలని కౌన్సిల్ సమావేశంలో మేయర్‌పై ఒత్తిడి చేస్తున్నారు. ప్రభుత్వం వెంటనే నిధులు విడుదల చేసి బిల్లులు సంబంధించిన డబ్బులు కాంట్రాక్టర్ల ఖాతాలో వేయాలని కాంట్రాక్టర్లు కోరుతున్నారు.

బిల్లులు చేశాం
- షాకీర్ అహ్మద్, నగరపాలక సంస్థ ఇఇ.

మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అభివృద్ధి పనులకు సంబంధించి బిల్లులు చేసి సిఎఫ్ఎంఎస్‌లో అప్‌లోడ్ చేశాం. ప్రభుత్వం నుంచి నిధులు మంజూరైన వెంటనే కాంట్రాక్టర్ల ఖాతాల్లో డబ్బులు జమ అవుతాయి.

జాతీయ కౌన్సిల్ సమావేశాలను జయప్రదం చేయండి

- సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గౌస్‌దేశాయి

ప్రజాశక్తి - కర్నూలు కార్పొరేషన్

అఖిల భారత కిసాన్ సభ జాతీయ కౌన్సిల్ సమావేశాలను విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు డి.గౌస్‌దేశాయి కోరారు. మంగళవారం కర్నూలు నగరంలోని కార్మిక, కర్షక భవన్‌లో కర్నూలు వ్యవసాయ మార్కెట్ యార్డు కోత అంగడి గుమాస్తాల యూనియన్ (సిఐటియు), ఎస్టేట్ హమాలీ కార్మికుల సమావేశం నిర్వహించారు. యూనియన్ అధ్యక్షులు ఎం.వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి హాజరైన సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు డి.గౌస్ దేశాయి, సిఐటియు నగర కార్యదర్శి సిహెచ్.సాయిబాబా, యూనియన్ గౌరవాధ్యక్షులు టి.రాముడు మాట్లాడారు. కేంద్ర, స్వాతంత్ర్యం కన్నా పూర్వం కార్మిక వర్గం పోరాడి హక్కులు సాధించుకున్నారని, రాష్ట్ర ప్రభుత్వ విధానాల వల్ల కార్మికులకు హక్కులకు దూరవుతున్నారని మండిపడ్డారు. యజమానులకు అనుకూలంగా చట్టాల్లో మార్పులు తీసుకొస్తున్నారని విమర్శించారు. కార్మిక వర్గమే కాకుండా రైతులు, ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని, రైతుల ఆత్మహత్యలు రోజురోజుకు పెరుగుతున్నాయని తెలిపారు. పెట్రోలు, డీజిల్, వంట గ్యాస్, నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటాయని, ప్రజలు ఏదీ కొని తినలేని పరిస్థితుల్లో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎదుర్కొనేందుకు కార్మిక, కర్షక ఐక్యత ఈ దేశంలో చాలా అవసరమని తెలిపారు. రాయలసీమ జిల్లాల కరువును దేశవ్యాప్తంగా చర్చించేందుకు ఈనెల 15, 16, 17న కర్నూలు నగరంలో అఖిలభారత కిసాన్ సభ జాతీయ కౌన్సిల్ సమావేశాలు జరుగుతున్నాయని చెప్పారు. ఈ నేపథ్యంలో 15న జరిగే ర్యాలీ, బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు. అనంతరం మార్కెట్ యార్డు కోత అంగడీ గుమాస్తాల యూనియన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. యూనియన్ గౌరవాధ్యక్షులుగా టి.రాముడు, అధ్యక్షులుగా ఎం.వెంకటేశ్వర్లు, యూనియన్ కార్యదర్శిగా పి.నాగరాజు, ఉపాధ్యక్షులుగా పి.వెంకటస్వామి, ట్రెజరర్‌గా వలీ, కమిటీ సభ్యులుగా శాలు, మద్దిలేటి, వెంకటేశ్వర్లు, మహేశ్వర్ రెడ్డి, నబిసా, రాము, అబ్దుల్లా, మౌలాలి, త్యాగరాజు, దస్తగిరి ఎన్నికయ్యారు. మనోహర్, రంగస్వామి, వెంకటస్వామి, పరశురాముడు, సంజీవ, నాగన్న, రామకృష్ణ, షేక్షావలీ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న గౌస్‌దేశాయి

అంగన్వాడీల వేతనాలు పెంచాలి

- శ్రామిక మహిళా సంఘం జిల్లా కన్వీనర్ నిర్మల
- నిరవధిక సమ్మె ప్రారంభం

ప్రజాశక్తి - కర్నూలు అగ్రికల్చర్

అంగన్వాడీలకు వెంటనే వేతనాలు పెంచాలని శ్రామిక మహిళా సంఘం జిల్లా కన్వీనర్ పి.నిర్మల, సిఐటియు జిల్లా కార్యదర్శి ఎమ్‌డి.అంజిబాబు, ఎఐటియుసి జిల్లా కార్యదర్శి మునెప్ప డిమాండ్ చేశారు. మంగళవారం కర్నూలు నగరంలోని ధర్నా చౌక్‌లో అంగన్వాడీల సమ్మె చేపట్టారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు పిఎస్.రాధాకృష్ణ, ఎఐటియుసి నగర కార్యదర్శి చంద్రశేఖర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. గతంలో పాదయాత్ర సందర్భంగా జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీ ప్రకారం తెలంగాణ ప్రభుత్వం కంటే అదనంగా వేతనం పెంచి ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో ఇప్పటికే వేతనాలు పెంచుకున్నప్పటికీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మాత్రం పెంచడం లేదని విమర్శించారు. పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా అంగన్వాడీలకు కూడా వేతనాలు పెంచాలని కోరారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అంగన్వాడీ ఉద్యోగులకు గ్రాట్యుటీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత సంవత్సర కాలంగా అంగన్వాడీ ఉద్యోగులు డిమాండ్లపై ఆందోళన చేస్తున్నప్పటికీ ప్రభుత్వం మాత్రం చర్చల పేరుతో కాలయాపన చేస్తోందని విమర్శించారు. అంగన్వాడీ ఉద్యోగులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.5 లక్షలు ఇవ్వాలని, రిటైర్డ్ అయిన తర్వాత పింఛను కొనసాగించాలని కోరారు. పింఛను రిటైర్డ్ అయ్యే సమయానికి ఉన్న జీతంలో సగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలని, వర్కర్లతో సమానంగా వేతనాలు ఇవ్వాలని, మినీ వర్కర్లకు కూడా ప్రమోషన్లు ఇవ్వాలని కోరారు. హెల్పర్స్‌కు టీచర్స్‌గా ప్రమోషన్ ఇవ్వడానికి వయో పరిమితిని 50 సంవత్సరాలకు పెంచాలని డిమాండ్ చేశారు. దీనిలో రాజకీయ జోక్యం అరికట్టాలని కోరారు. ఎఫ్ఆర్ఎస్‌ను రద్దు చేయాలని, అన్ని యాప్‌లను కలిపి ఒకే యాప్‌గా మార్చాలని కోరారు. సర్వీసులో ఉండి మరణించిన అంగన్వాడీ టీచర్ కుటుంబానికి ఒక ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. మిగిలిన డిమాండ్లు కూడా పరిష్కారం అయ్యేంతవరకు అంగన్వాడీ ఉద్యోగులు తమ పోరాటాన్ని కొనసాగించాలని కోరారు. సిఐటియు నగర అధ్యక్షులు నరసింహులు, నగర కార్యదర్శి విజయ్, నగర నాయకులు సుధాకరప్ప, మహ్మద్ రఫీ, ఏసు, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు రేణుకమ్మ, విజయభారతి, అర్బన్ ప్రాజెక్టు నాయకులు బాలదుర్గమ్మ, ఎఐటియుసి నాయకులు మల్లన్న, అంగన్వాడీ వర్కర్స్ అసోసియేషన్ నాయకులు సునంద, చౌడేశ్వరి, రాధిక, వరలక్ష్మి పాల్గొన్నారు.

సమ్మెనుద్దేశించి మాట్లాడుతున్న నాయకులు

50 ఏళ్ల నాటి పాత గోడలపై కొత్త బ్రిడ్జి నిర్మాణం

- ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు ఎలా అనుమతి ఇచ్చారు..?
- పిపిఎస్ఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు పుల్లారెడ్డి

ప్రజాశక్తి - కర్నూలు హాస్పిటల్

50 ఏళ్ల నాటి పాత గోడలపై మున్సిపల్ అధికారులు కొత్త బ్రిడ్జి నిర్మిస్తుంటే ప్రభుత్వ అధికారులు, ఎమ్మెల్యేలు ఎలా అనుమతించారని పట్టణ పౌర సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఇ.పుల్లారెడ్డి ప్రశ్నించారు. 40 వేల మందికి ఉపయోగపడే ఇద్దరు ఎమ్మెల్యేల సరిహద్దు బ్రిడ్జి నిర్మాణంపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. మంగళవారం శిథిలావస్థకు చేరిన కల్లూరు వక్కెర వాగు బ్రిడ్జిపై సిమెంట్ కాంక్రీట్ వేసిన సందర్భంగా పిపిఎస్ఎస్ ప్రతినిధి బృందం అక్కడికి వెళ్లి గోడలను పరిశీలించింది. ఈ సందర్భంగా పిపిఎస్ఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు ఇరిగినేని పుల్లారెడ్డి, నగర నాయకులు ఎ.వెంకటేశ్వర్లు, ఎస్ఆర్.గౌడ్ మాట్లాడారు. కల్లూరు వక్కెర వాగుపై బ్రిడ్జి ఎప్పుడు కూలిపోతుందోనని స్థానిక ప్రజలు ప్రాణాలను అరిచేతుల్లో పెట్టుకొని ప్రయాణం చేస్తున్నారని తెలిపారు. కొత్త బ్రిడ్జి నిర్మాణం కోసం 15 ఏళ్లుగా ఎదురుచూసిన ప్రజలు ప్రస్తుత బ్రిడ్జి నిర్మాణం చూసి మరింత ఆందోళనకు గురయ్యే పరిస్థితి ఏర్పడిందని చెప్పారు. 50 ఏళ్ల నాటి పాత గోడలపై మున్సిపల్ అధికారులు కొత్త బ్రిడ్జి నిర్మిస్తుంటే ప్రభుత్వ అధికారులు, ఎమ్మెల్యేలు ఎలా అనుమతించారని ప్రశ్నించారు. రూ.4 కోట్లతో కల్లూరు వక్కెర బ్రిడ్జి నిర్మిస్తామని గతంలో చెప్పిన రోడ్లు భవనాల శాఖ అధికారుల హామీ ఏమైందని నిలదీశారు. రోడ్లు భవనాల శాఖ నిర్మించాల్సిన బ్రిడ్జిని మున్సిపల్ కార్పొరేషన్ నిధులు ఎలా ఖర్చు చేస్తున్నారో ప్రజలకు తెలపాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం రోడ్లు, వంతెనల నిర్మాణాలకు, మరమ్మతుల కోసం తెచ్చిన రూ.వందల కోట్ల రుణాలు, పెట్రోల్, డీజిల్‌పై వేస్తున్న ప్రత్యేక పన్ను, వాహనాలపై వసూలు చేస్తున్న రోడ్డు టాక్స్ రూ.వందల కోట్లు ఏం చేశారని సంబంధిత శాఖ అధికారులను ప్రజాప్రతినిధులు ప్రశ్నించాలని డిమాండ్ చేశారు. నాయకులు ఆర్.విష్ణు, ఎస్.మన్సూర్, ఎన్.మద్దిలేటి, ఎన్.శ్రీనివాసరెడ్డి, సివి.వర్మ, ఎల్లా గౌడ్, ఎస్.సెమీవుల్లా, మహబూబ్ బాషా పాల్గొన్నారు.

వక్కెర వాగు బ్రిడ్జి కింద శిథిలమైన గోడలను చూపుతున్న నాయకులు

ఎఐకెఎస్ జాతీయ కౌన్సిల్ సమావేశాలను జయప్రదం చేయాలి

- కల్లూరు మండలంలో జీపు జాతా

ప్రజాశక్తి - కర్నూలు హాస్పిటల్

కర్నూల్ నగరంలో ఈ నెల 15, 16, 17వ తేదీల్లో జరిగే ఎఐకెఎస్ జాతీయ కౌన్సిల్ సమావేశాలను జయప్రదం చేయాలని కోరుతూ కల్లూరు మండలం పెద్దపాడు గ్రామంలో జీపు జాతా ప్రచార కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం మండల కార్యదర్శి ఎ.కృష్ణ, సిఐటియు మండల కార్యదర్శి కె.మధు మాట్లాడారు. ఈ నెల 15వ తేదీన జరిగే బహిరంగ సభలో మండలంలోని రైతులు అధిక సంఖ్యలో పాల్గొనాలని జయప్రదం చేయాలని కోరారు. కరువుతో వెనుకబడిన కర్నూలు జిల్లాలో ఎఐకెఎస్ జాతీయ కౌన్సిల్ సమావేశాలు జరగడం ఎంతో శుభ పరిణామంగా రైతులు భావిస్తున్నారని అన్నారు. జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులు పూర్తిచేయాలనే నినాదంతో రైతాంగ సమస్యలు పరిష్కరించా లని, జిల్లాలోని రైతులు పాలకులను నిలదీయడానికి ఈ మహాసభ తోడ్పడుతుందని తెలిపారు. జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయాలని, కల్తీ విత్తనాలు, నకిలీ క్రిమిసంహారక మందులను అదుపు చేయాలని, మోటార్లకు మీటర్లు ఏర్పాటు చేసే విధానాలు రద్దు చేయాలని, పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని, ప్రతి రైతుకు రూ. 2 లక్షల వరకు పంట నష్టపరిహారం ఇవ్వాలని, పంటల బీమాను అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు కేశాలు, వెంకటేశ్వర్లు, హరి, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నాయకులు మధు

మెడికవర్ హెల్త్ ప్యాకేజీని వినియోగించుకోవాలి : ఎస్‌పి

ప్రజాశక్తి - కర్నూలు హాస్పటల్

మెడికవర్ హాస్పిటల్స్ వారు అందిస్తున్న నూతన సంవత్సర హెల్త్ ప్యాకేజీని ప్రజలు వినియోగించుకోవాలని జిల్లా ఎస్‌పి కృష్ణకాంత్ తెలిపారు. నూతన సంవత్సరపు హెల్త్ ప్యాకేజీ బ్రోచర్‌ను జిల్లా ఎస్‌పి కృష్ణకాంత్, మెడికవర్ హాస్పిటల్స్ క్లస్టర్ హెడ్ మహేశ్వర్ రెడ్డిలు మంగళవారం ఆవిష్కరించారు. అనంతరం ఎస్‌పి మాట్లాడుతూ అత్యాధునిక సదుపాయాలు, పరికరాలు, అనుభవజ్ఞులైన డాక్టర్స్ కలిగి అన్ని రకాల వైద్య సేవలను అందిస్తున్న మెడికవర్ హాస్పిటల్స్ వారు రూ. 11,200 విలువగల ప్యాకేజీను అతి తక్కువకు కేవలం రూ. 2,499లకు మాత్రమే అందించడం చాలా మంచి విషయమన్నారు. కర్నూలు జిల్లా, పరిసర ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలన్నారు. క్లస్టర్ హెడ్ మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ అత్యాధునిక సదుపాయాలు, పరికరాలు, అనుభవజ్ఞులైన డాక్టర్స్, 24/7 ఎమర్జెన్సీ వైద్య సేవలు, అంబులెన్సు సదుపాయాల వల్ల పేషెంట్స్ క్లిష్టమైన స్థితిలో హాస్పిటల్‌కి వచ్చినా వారిని కాపాడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడికవర్ హాస్పిటల్స్ సెంటర్ హెడ్ నీలా రెడ్డి, మార్కెటింగ్ హెడ్ ఖాదర్ బాషా తదితరులు పాల్గొన్నారు.

హెల్త్ ప్యాకేజీని బ్రోచర్‌ను విష్కరిస్తున్న ఎస్‌పి కృష్ణకాంత్, మెడికవర్ హాస్పటల్స్ క్లస్టర్ హెడ్ మహేశ్వర్ రెడ్డి

అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి : సిఐటియు

కోడుమూరు : మాట్లాడుతున్న నాయకులు

వెల్దుర్తి : నిరసన దీక్ష చేపడుతున్న నాయకులు

ప్రజాశక్తి - కోడుమూరు

అంగన్వాడీలకు కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, గ్రాడ్యూటీ, పెన్షన్ సౌకర్యం, ఇతర సమస్యలు పరిష్కరించాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు జె.మోహన్, మండల కార్యదర్శి జిపి ఈరన్న, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్ట్ ఉపాధ్యక్షురాలు సూలమ్మ, అరుణ, అనంతమ్మలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వ తీరును నిరసిస్తూ అంగన్వాడీలు మంగళవారం కోడుమూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయం ముందు సమ్మెలో భాగంగా నిరసన దీక్ష చేపట్టారు. దీక్షా శిబిరంలో కోడుమూరు, గూడూరు, బెళగల్ మండలాల్లోని అంగన్వాడీ కార్మికులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడారు. అంగన్‌వాడీల సమస్యలను సమ్మె కాలపులోపు పరిష్కరించాలని, లేనిపక్షంలో సమ్మెను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకురాలు మంజుల, రజియా, ఫాతిమా, రత్నమ్మ, సునంద, అనంతమ్మ, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. **వెల్దుర్తి :** వెల్దుర్తి, క్రిష్ణగిరి మండలాల అంగన్వాడి వర్కర్స్ వెల్దుర్తి ఎమ్మార్వో, ఎంపీడీవో ఆఫీస్‌ల ముందు సమ్మె నిర్వహించారు. ఏఐటియుసి, సిఐటియు, ఆటో వర్కర్స్ అనుబంధ సంఘాలు అంగన్‌వాడీలకు సంఘీభావంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ ఈదమ్మ, చాందిని, వరలక్ష్మి, సుజాత పాల్గొన్నారు. **పత్తికొండ :** పత్తికొండలోని ఊరువాకిలి వద్ద అంగన్‌వాడీలు అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్, సిఐటియు ఆధ్వర్యంలో సమ్మె చేపట్టారు. సిఐటియు మండల కార్యదర్శి గోపాల్ మాట్లాడారు. అంగన్వాడీ యూనియన్ నాయకులు కాంతమ్మ పద్మజ షాజహాన్, సిపిఎం మండల కార్యదర్శి రంగారెడ్డి, దస్తగిరి సురేంద్ర, సిఐటియు మద్దికెర కార్యదర్శి బురుజుల రాముడు, వెంకటేశ్వర్ రెడ్డి, కాశి, గిత్త రమేష్, ఆవాజ్ కమిటీ తాజ్ తదితరులు పాల్గొన్నారు.

పత్తికొండ : మాట్లాడుతున్న నాయకులు

విరాళాన్ని అందజేస్తున్న మహిళా సంఘాల నాయకురాళ్లు

మహిళా సంఘాలు రూ. లక్ష విరాళం

ప్రజాశక్తి - కర్నూలు కార్పొరేషన్ : కర్నూలు నగరంలో ఈ నెల 15, 16, 17 తేదీల్లో అఖిలభారత జాతీయ కౌన్సిల్ సమావేశాలు జరుగుతున్న సందర్భంగా మహిళా సంఘాలు రైతులకు తాము అండగా ఉంటామని తెలియజేస్తూ రూ. లక్ష విరాళాన్ని చెక్కు రూపంలో మంగళవారం అందజేశారు. సుందరయ్య భవన్లో ఎపి రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎ.రాజశేఖర్‌లకు మహిళా సంఘాల నేతలు జి.ధనలక్ష్మి, కెఎస్.పద్మ, జె.కిరణ్మయిలు విరాళాన్ని అందజేశారు. విరాళం ఇచ్చిన మహిళా సంఘం నాయకులకు వారు ధన్యవాదాలు తెలియజేశారు.

గ్రామ పాలన మెరుగుదలగా ఉండాలి

ప్రజాశక్తి - సి బెళగల్ : గ్రామ పాలన ఇకపై మెరుగుదలగా ఉండాలని ఎంపీడీఓ శ్రీనివాసులు, ఈఓఆర్డీ సందీప్‌లు కార్యదర్శులకు సూచించారు. మంగళవారం సి.బెళగల్‌లోని మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కార్యదర్శులు ప్రజలకు అందుబాటులో ఉండాలని తెలిపారు. గ్రామాల్లో పారిశుధ్యం, తాగునీరు, వీధిదీపాల సమస్యలపై వినతులు వస్తే తక్షణమే స్పందించి పరిష్కరించాలని, అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

మోటార్ సైకిల్ దొంగలు అరెస్ట్

ప్రజాశక్తి - వెల్దుర్తి : మోటారు సైకిల్‌ను దొంగలించిన కేసులో నిందితులను అరెస్టు చేసినట్లు వెల్దుర్తి ఎస్ఐ మంగళవారం తెలిపారు. బొమ్మిరెడ్డిపల్లి-అల్లుగుండు గ్రామాల మధ్య ఎన్‌హెచ్-44 రోడ్డు పక్కన గల శివాలయం వెనుక ఉన్నారని వచ్చిన సమాచారం మేరకు వెల్దుర్తి ఎస్సై, సిబ్బందితో పాటు అక్కడికి వెళ్లి నిందితులు ప్యాపిలి మండలం మాధవరం గ్రామం దర్శినేని నాగభూషణం, తెలంగాణ రాష్ట్రం మహబూబ్ నగర్‌లోని సంజీవ నగర్ ఎ.అనిల్‌లను అరెస్టు చేశారు. వారి వద్ద నుండి మూడు మోటారు సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు. నిందితులను రిమాండ్ నిమిత్తం డోన్ కోర్టుకు తరలించారు.

నలుగురు పేకాటరాయుళ్ల అరెస్టు

ప్రజాశక్తి - సి బెళగల్ : మండలంలోని కంబదహాల్ గ్రామంలో పేకాట ఆడుతున్న నలుగురికి పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. పట్టుబడిన బోయ బీషన్న, కోమటి గోపాలయ్య, కాప విద్యాసాగర రెడ్డి, కురువ వెంకటేశ్వర్లపై కేసు నమోదు చేశారు. వారి వద్ద నుండి రూ.1650 నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై మన్మథ విజయ్ తెలిపారు.

ఆలూరులో గోడపత్రికలను విడుదల చేస్తున్న నాయకులు

బహిరంగ సభను జయప్రదం చేయండి

- సిఐటియు జిల్లా అధ్యక్షులు రాధాకృష్ణ

ప్రజాశక్తి-ఆలూరు

ఈనెల 15, 16, 17న జరిగే ఎఐకెఎస్ ఆల్ ఇండియా కిసాన్ సభ జాతీయ కౌన్సిల్ సమావేశాలను, భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు పిఎస్.రాధాకృష్ణ కోరారు. మంగళవారం ఆలూరు జ్యోతిబసు భవన్‌లో గోడపత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతు సమస్యలను పరిష్కరించకుండా విత్తనాలు, ఎరువులు, పురుగు మందు ధరలు పెంచి నడ్డివిరుస్తున్నాయని తెలిపారు. వాతావరణ మార్పులతో పంటలు పండక, వచ్చిన కాస్తో కూస్తో పంటకు గిట్టుబాటు ధరలు కల్పించడం లేదని చెప్పారు. ఈ ప్రభుత్వాలకు పోరాటాలతోనే సమాధానం చెప్పాలని తెలిపారు. అఖిల భారత కిసాన్ సభ జాతీయ కౌన్సిల్ సమావేశాలు కర్నూలు నగరంలో జరగబోతున్నాయని, సభలు, సమావేశాలను జయప్రదం చేయాలని కోరారు. సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కెపి.నారాయణ స్వామి, షాకీర్, కృష్ణ, నాగరాజు, వీరేష్, డివైఎఫ్ఐ నాయకులు మైనా, గోవర్ధన్ పాల్గొన్నారు. **ఆస్పరి**లోని సుందరయ్య భవనంలో గోడపత్రికలను విడుదల చేశారు. సిపిఎం మండల కార్యదర్శి హనుమంతు, రైతుసంఘం మండల నాయకులు బాలకృష్ణ, రంగస్వామి, రామాంజినేయులు, మధు రెడ్డి, వెంకట రాముడు, మల్లి, కుమార్, వీరభద్ర, ఏకాంబరం పాల్గొన్నారు.

ఆర్‌టిసి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

- ఎన్ఎంయు రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రమణారెడ్డి, శ్రీనివాసరావు

ప్రజాశక్తి - ఆదోని

ఆర్‌టిసి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ఎన్ఎంయు రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పివి.రమణా రెడ్డి, వై.శ్రీనివాస రావు, రీజనల్ కార్యదర్శి మద్దిలేటి డిమాండ్ చేశారు. మంగళవారం ఆదోని డిపో ఎదుట భోజన విరామ సమయంలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఇపిఎఫ్ 95, సిపిఎస్‌పై ఆప్షన్ నిలుపుదల చేసి ఉద్యోగి ఎప్పుడైనా ఆప్షన్‌ను ఇచ్చుకునే వెసలుబాటు కల్పించాలని కోరారు. ఆర్‌టిసి ఉద్యోగులకు ఇహెచ్ఎస్ నుంచి మినహాయింపు ఇచ్చి, సంస్థలో ఇది వరకే ఉన్న పరిమితి లేని వైద్యాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. మెడికల్ లీవ్‌లో ఉన్న ఉద్యోగులకు ప్రభుత్వ నిబంధనల మేరకు వేతనం చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్యారేజీలో ఖాళీలను ప్రమోషన్లు, రిక్రూట్‌మెంట్ ద్వారా భర్తీ చేయాలని కోరారు. ముఖ్య సలహాదారులు లక్ష్మన్న, డిపో కార్యదర్శి హరిబాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ బసవ రాజు, అధ్యక్షులు దాదా, గారేజ్ కార్యదర్శి షరీఫ్ పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి జై భీమ్ మాల మహానాడు అండ

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

ఆర్థిక సాయం అందిస్తున్న రంగయ్య, మల్లేష్

మృతుని కుటుంబానికి జైభీమ్ మాల మహానాడు నాయకులు అండగా నిలిచారు. మండలంలోని కడివెళ్ల గ్రామానికి చెందిన మాల తిక్కస్వామి మృతి చెందారు. మంగళవారం గ్రామానికి వెళ్లి ఆయన కుటుంబ సభ్యులను జై భీమ్ మాల మహానాడు రాయలసీమ జిల్లాల అధ్యక్షులు రంగయ్య, జిల్లా అధ్యక్షులు మల్లేష్ పరామర్శించారు. మాల తిక్కస్వామి కుటుంబాన్ని ఓదార్చి ఆర్థిక సహాయం చేసి భరోసా ఇచ్చారు. దళిత వాడలో మాలల ముఖాముఖి నిర్వహించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. 35 ఏళ్ల నుంచి నీటి సమస్యలతో సతమతమవుతున్న గ్రామానికి జిజిఎం ప్రాజెక్టు కింద రాష్ట్ర ఎస్సీ కమిషన్ విక్టర్ ప్రసాద్ దగ్గరకు సమస్యను తీసుకెళ్లి దాదాపు రూ.50 లక్షలు తీసుకొచ్చిన విషయాన్ని గుర్తు చేసుకున్నారు. గ్రామస్తులు మాట్లాడుతూ... ఏ సమస్య వచ్చినా ఇంటికి పెద్దకొడుకుగా రంగయ్య ఉంటారని తెలిపారు. ప్రతి నిరుపేద దళిత గుడిసెల్లో వెలిగే ఆశాజ్యోతి రంగయ్య అని, ఆయనను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటామని చెప్పారు. రోజూ ఏదో ఒక గ్రామం పర్యటిస్తూ దళితుల సమస్యలు అడిగి తెలుసుకుంటున్నారని తెలిపారు. యువదళం జిల్లా నాయకులు రాముడు, బలరామ్, బాలాజీ, బాలు, తుకారామ్ హర్షించారు. పెద్దలు పరమేష్, హుస్సేని, నాగేష్, యువత నర్సింహ, లక్ష్మణ్ పాల్గొన్నారు.

'ఆడుదాం ఆంధ్ర'ను జయప్రదం చేద్దాం : ఎంపిడిఒ

ప్రజాశక్తి - కౌతాళం

మాట్లాడుతున్న ఎంపిడిఒ సుబ్బరాజు

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'ఆడుదాం ఆంధ్ర'ను జయప్రదం చేద్దామని ఎంపిడిఒ సుబ్బరాజు తెలిపారు. మంగళవారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో మండలంలోని 23 గ్రామ సచివాలయాల్లో పని చేస్తున్న వలంటీర్లతో మండల స్థాయిలో 'ఆడుదాం ఆంధ్ర టోర్నమెంట్-2023' కింద శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మండలస్థాయి టోర్నమెంట్‌ను ప్రతి అధికారీ బాధ్యతగా తీసుకొని విధులు నిర్వహించాలన్నారు.

జాతీయ కౌన్సిల్ సమావేశాలను జయప్రదం చేయండి

- రైతుసంఘం జిల్లా అధ్యక్షులు వెంకటేశులు

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

ఈనెల 15, 16, 17న కర్నూలులో జరిగే ఆల్ ఇండియా కిసాన్ సభ జాతీయ కౌన్సిల్ సమావేశాలను జయప్రదం చేయాలని రైతుసంఘం జిల్లా అధ్యక్షులు కె.వెంకటేశులు, వ్యకాస జిల్లా ఉపాధ్యక్షులు కె.లింగన్న కోరారు. ఈనెల 15న కర్నూలు పాత బస్టాండ్‌లో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని తెలిపారు. మంగళవారం మండలంలోని పెద్దతుంబలం, దొడ్డనకేరి గ్రామాల నుంచి జాతాను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. దేశ నలుమూలల నుంచి వందలాదిమంది ఉద్యమ నాయకులు, రైతు ప్రతినిధులు కర్నూలులో మూడు రోజుల పాటు కౌన్సిల్ సమావేశాల్లో పాల్గొంటున్నారని తెలిపారు. రైతులకు గిట్టుబాటు ధర, రుణమాఫీ, విద్యుత్ సవరణ చట్టం, రాష్ట్రంలో ప్రాజెక్టులు, కరువు సమస్యలపై చర్చిస్తారని చెప్పారు. 15న బహిరంగ సభకు కేరళ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బాలగోపాల్, ఆల్ ఇండియా కిసాన్ సభ జాతీయ నాయకులు అశోక్ ధావలే, హన్నన్ మొల్లా, విజ్జు కృష్ణన్ హాజరయి మాట్లాడతారని తెలిపారు. జిల్లాలోని రైతులు పెద్ద ఎత్తున తరలి రావాలని కోరారు. ఈ జాతా మండలంలోని అన్ని గ్రామాల్లో సాగింది. రైతుసంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు కె.శేఖర్, బి.అయ్యప్ప, సిఐటియు మండల అధ్యక్ష, కార్యదర్శులు జె.రామాంజనేయులు, బి.వీరారెడ్డి, కెవిపిఎస్ మండల అధ్యక్షులు మునిస్వామి, డివైఎఫ్ఐ మండల సహాయ కార్యదర్శి చిరంజీవి పాల్గొన్నారు. **కోసిగి** మండల కమిటీ ఆధ్వర్యంలో ఆటో జాతా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతుసంఘం జిల్లా అధ్యక్షులు వెంకటేశులు మాట్లాడారు. మండలంలో పులికనుమ ద్వారా సాగునీరు ఇస్తామని చెప్పి ఇంతవరకు సాగునీరు అందించలేకపోయారని విమర్శించారు. ఆర్‌డిఎస్ కుడి కాలువ నిర్మాణం చేపట్టి ఈ ప్రాంత రైతులకు సాగునీరు ఇవ్వాలని కోరారు. వర్షాభావ పరిస్థితుల వల్ల పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.30 వేల నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆటోజాతా మండలంలోని జంపాపురం, సజ్జలగుండం, ఐరన్‌గల్లు, సాతనూరు కొట్టాల, అగసనూరు, కందుకూరు, కామన్ దొడ్డి, ఆర్లబండ, కోల్మన్ పేట, దుద్ది తదితర గ్రామాల్లో సాగింది. రైతు సంఘం మండల కార్యదర్శి వీరేష్, సిఐటియు మండల కార్యదర్శి రాముడు, వ్యకాస మండల కార్యదర్శి నాగేంద్ర, చిన్నారెడ్డి, ఆటో యూనియన్ నాయకులు రాము, కోసిగయ్య పాల్గొన్నారు.

ఆదోనిలో మాట్లాడుతున్న నాయకులు

కదం తొక్కిన అంగన్వాడీలు

- సమస్యలు పరిష్కారమయ్యే వరకు ఉద్యమం
- యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటమ్మ

ప్రజాశక్తి - ఆదోని

ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నిర్లక్ష్యం చేస్తున్నారని, తమ సమస్యలు పరిష్కారమయ్యే వరకు ఉద్యమం కొనసాగిస్తామని అంగన్వాడీలు కదంతో తొక్కారు. అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వెంకటమ్మ, సిఐటియు సీనియర్ నాయకులు మహానంద రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం అనుబంధ యూనియన్ల ఆధ్వర్యంలో నిరవధిక సమ్మె చేపట్టారు. ఇంతకుముందు బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. తమ సమస్యలు న్యాయమైనవని, పరిష్కారమయ్యే వరకు సమిష్టిగా ఉద్యమం కొనసాగిస్తామన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. అంగన్వాడీలకు తెలంగాణ కన్నా అదనంగా వేతనాలు పెంచాలన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ ఇవ్వాలని, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ రూ.5 లక్షలకు పెంచాలని కోరారు. పింఛను సౌకర్యం చివరి జీతంలో 50 శాతం ఇవ్వాలన్నారు. రాజకీయ జోక్యాన్ని అరికట్టాలని తెలిపారు. సూపర్‌వైజర్ ప్రమోషన్‌కు 50 ఏళ్లు పెంచాలన్నారు. సర్వీసులో చనిపోయిన అంగన్వాడీ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, రిటైర్‌మెంట్ వయస్సు 62 ఏళ్లకు పెంచాలని కోరారు. వేతనంతో కూడిన లీవ్ సౌకర్యం కల్పించాలని తెలిపారు. మెనూ చార్జీలను పెంచాలని, గ్యాస్‌ను ప్రభుత్వమే సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న సెంటర్ అద్దెలు, టిఎ బిల్లులు ఇవ్వాలన్నారు. ఫేస్ యాప్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ నాయకులు వరలక్ష్మి, జానకి, శారద, పట్టణ నాయకులు టి.వీరేష్, సిఐటియు పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు తిప్పన్న, గోపాల్, అంగన్వాడీ వర్కర్లు పద్మ, రేణుక, సరోజ, వీరమ్మ, మీనా కుమారి, రిజ్వానా, ఎఐటియుసి నాయకులు ఈరమ్మ, సోమక్క పాల్గొన్నారు. **ఎమ్మిగనూరు**లో సిఐటియు, ఎఐటియుసి, ఐఎఫ్‌టియు అనుబంధ అంగన్వాడీ యూనియన్ ఆధ్వర్యంలో సమ్మె నిర్వహించారు. సమ్మెలో భాగంగా పట్టణంలో ర్యాలీ నిర్వహించి ధర్నా చేపట్టారు. సిఐటియు డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు గోవిందు, బి.రాముడు, ఎఐటియుసి తాలూకా నాయకులు వి.తిమ్మగురుడు, ఐఎఫ్‌టియు నాయకులు కె.ప్రసాద్, ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా సహాయ కార్యదర్శి బి.గోవర్ధనమ్మ, అర్బన్ అధ్యక్ష, కార్యదర్శులు నాగలక్ష్మి, నాగ శిరోమణి, కృష్ణవేణి, అంగన్వాడీ నాయకులు పద్మ, శైలజ, నాగేశ్వరమ్మ, బసమ్మ, బండ లత, గ్రేషమ్మ, మేరీ, నీరజ, మల్లేశ్వరి, పుష్ప, జయమ్మ, శంషాద్ బేగం, సునీత, రాగమ్మ, ప్రభావతి, సునంద, వెంకటేశ్వరమ్మ, తులసి, ప్రమీలమ్మ పాల్గొన్నారు. **మంత్రాలయం**లో సిఐటియు ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయి అంగన్వాడీ కార్యకర్తలతో ర్యాలీ నిర్వహించారు. రాఘవేంద్ర సర్కిల్‌లో మానవహారం చేపట్టారు. అనంతరం స్థానిక ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. సిఐటియు నాయకులు తిక్కన, మండల కార్యదర్శి జయరాజు, ప్రాజెక్టు కన్వీనర్ ఎబిసాబి, ఉదియ, వరలక్ష్మి, అధ్యక్షులు విశాలాక్షి, భీమేశ్వరి, నాయకులు ఎస్.వీరేష్, అంజి, ప్రాణేష్ పరమేష్, ఆంధ్రయ్య పాల్గొన్నారు. **ఆలూరు**లో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి సమ్మెను ప్రారంభించారు. సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కెపి.నారాయణ స్వామి, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ తాలూకా కార్యదర్శి జయశ్రీ, నాయకులు భారతి, బాలరంగమ్మ, లక్ష్మీ, సరస్వతి, సుజాత, ప్రభావతి, పుష్పవతి, వెంకటలక్ష్మి పాల్గొన్నారు. **ఆస్పరి**లో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కూరగాయల మార్కెట్ నుంచి ర్యాలీగా వెళ్లి అంబేద్కర్ సర్కిల్ వద్ద ధర్నా చేపట్టారు. అనంతరం సచివాలయం వద్ద నిరవధిక సమ్మె నిర్వహించారు. సిపిఐ జిల్లా సమితి సభ్యులు నాగేంద్రయ్య, సిపిఎం మండల కార్యదర్శి హనుమంతు, సిఐటియు మండల కార్యదర్శి రామాంజినేయులు, ఎఐటియుసి నాయకులు చంద్రశేఖర్, సిపిఐ మండల కార్యదర్శి విరుపాక్షి, ఎఐటియుసి మండల కార్యదర్శులు కృష్ణమూర్తి, సిపిఎం నాయకులు బాలకృష్ణ, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ నాయకులు జ్యోతి, సరోజమ్మ, ప్రమీలమ్మ, విశ్వకుమారి, విజయలక్ష్మి, రాధమ్మ, మోహరిన్, చిట్టెమ్మ, సంజమ్మ, శ్రీదేవి, గీతావాణి పాల్గొన్నారు. **కౌతాళం**లో సిఐటియు ఆధ్వర్యంలో సమ్మె చేపట్టారు. సిఐటియు కార్యాలయం నుంచి ర్యాలీగా వెళ్లి అంబేద్కర్ విగ్రహం సర్కిల్‌లో మానవహారం ఏర్పాటు చేశారు. నాలుగు రోడ్లను దిగ్బంధించడంతో పాటు రాస్తారోకో నిర్వహించారు. విజయలక్ష్మి అధ్యక్షత వహించారు. రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కె.మల్లయ్య, మండల కార్యదర్శి మేలిగిరి ఈరన్న, అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ నాయకులు విజయలక్ష్మి, ఖాసింబీ, కామాక్షి, విజయలక్ష్మి, రాధ, దీప్తి, చాముండి, సుధా, అపర్ణ, సురేఖ, కావేరి, ఈరమ్మ పాల్గొన్నారు.

ఆదోనిలో నిరసన వ్యక్తం చేస్తున్న అంగన్వాడీలు

ఆస్పరిలో ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

రెడ్ల సంక్షేమ సంఘం నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

రెడ్ల సంక్షేమ సంఘం నూతన క్యాలెండర్‌ను ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. మంగళవారం స్థానిక ఎమ్మెల్యే స్వగృహంలో రెడ్ల సంక్షేమ సంఘం ఆర్.సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. మండల కన్వీనర్ బిఆర్.బసిరెడ్డి, రెడ్ల సంక్షేమ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE II ADDL. DISTRICT JUDGE KURNOOL AT ADONI
A.S. No.14/2022

Between:-
Golla Pedda Eranna and another ... Appellants
Versus
Golla Sreenivasulu and others ... Respondents

NOTICE TO RESPONDENT NO.3

To.
R-3 Golla Chinna Eramma @ Golla Santhamma, w/o. Thimmappa, House wife, Hindu, aged about 38 years, R/o. H.No. 9-261/1, Marathigeri, Adoni Town, Kurnool District, A.P.

Whereas the above named appellant filed the above case is for Partition suit. You are hereby order to take notice and appear before this court at 10.30 A.M. on 18/12/2023 in person or through Advocate and file your objections if any. Else you will be set exparte and the above appeal will be decided in your absence.

//By Order of the Court//
Sri T. NAGARAJU,
Sri. T. MADHUSUDHAN,
Advocates for appellants,
Adoni

మహారాజ శ్రీ కర్నూలు నాలుగవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
ఓ.యస్.నెం.125/2023

బి.క్రిష్ణారెడ్డి ... వాది
-వర్సెస్-
ఎ.శాంతకుమారి అలియాస్ పి.నరసమ్మ వగైరా ... ప్రతివాదులు

2,3,4,5 ప్రతివాదులకు దావా సమన్లు

2. జి.సరళ భర్త లేటు జి.శ్రీనివాస్.
3. జి.మమత తండ్రి లేటు జి.శ్రీనివాస్.
4. జి.శ్రీకాంత్ తండ్రి లేటు జి.శ్రీనివాస్.
5. సాలె లక్ష్మయ్య తండ్రి లేటు జి.శ్రీనివాస్.

అందరి నివాసం: ఇంటి.నెం.3/11,పాత కల్లూరు, కర్నూలుసిటి, కర్నూలు జిల్లా.

పై నెంబరు దావాలో వాది, దావా షెడ్యూలు దాఖాల ఆస్థిలో తానే హక్కుదారుడనని సదరు అస్తి వాది స్వాధీనములూ ఉన్నదని,(2) ఒకటవ ప్రతివాది యొక్క 19-4-2007 వ తేదిన దస్తా వేజు నెం.6459/2007ను రద్దు చేయమని (3) దావా షెడ్యూలు ఆస్తిలో ప్రతివాదులగాని వారి తరుపున మనుష్యులుగాని ప్రవేశించకుండా పర్మినెంటు ఇంజన్‌క్షన్ ఉత్తర్వు ఇప్పించమని మరియు కోర్టు ఖర్చులు ఇప్పించమని దావా దాఖాలు చేసినాడు. ఇందులో 2 నుండి 5 వరకు ప్రతివాదులు అయిన మీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న యెడల 18-1-2024 వ తేది ఉదయం 10.30 గంటలకు మీరు కాని మీ తరుపు అద్వకేటు ద్వారా కాని పై కోర్టులో హాజరై తెలుపుకొనగలరు. లేని యెడల సదరు దావా మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

షెడ్యూలు: కర్నూలుజిల్లా,కర్నూలు మున్సిపల్ కార్పోరేషన్, జొహరాపురం గ్రామము సర్వే నెం.137, వాసవినగర్‌లోని ప్లాటు నెం.328 ఇంటి స్థలము.
తూర్పు-పడమర :40 అడుగులు.ఉత్తర-దక్షిణం:60 అడుగులు.
మొత్తంవిస్తీర్ణం :2.100 చ.అడుగులు.
తూర్పు : 319బి మరియు 322 ఎ నంబరు గల ప్లాటు. పడమర : 327 నంబరు ప్లాటు.
ఉత్తరం : 319 నంబరు ప్లాటు.
దక్షిణం : 33 అడుగుల రోడ్డు

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
వాయిదా : 18-01-2024

సి.వి.శ్రీనివాసులు, సి.సురేష్,
వాది పరం అడ్వకేట్లు, కర్నూలు.

మహారాజ శ్రీ కర్నూలు నాలుగవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
ఐ.ఎ.నెం.78 /2023 ఇన్ ఓ.యస్.నెం.125/2023

బి.క్రిష్ణారెడ్డి ... అర్జీదారు/వాది
-వర్సెస్-
ఎ.శాంతకుమారి అలియాస్ పి.నరసమ్మ వగైరా ... రెస్పాండెంట్లు/ప్రతివాదులు

2 నుండి 5 వరకు రెస్పాండెంట్లు/ప్రతివాదులకు ఆర్డర్ 39 రూలు 1 మరియు 2 సి.పి.సి ప్రకారం నోటీసులు

2. జి.సరళ భర్త లేటు జి.శ్రీనివాస్.
3. జి.మమత తండ్రిచ లేటు జి.శ్రీనివాస్.
4. జి.శ్రీకాంత్ తండ్రి లేటు జి.శ్రీనివాస్.
5. సాలె లక్ష్మయ్య తండ్రి లేటు జి.శ్రీనివాస్.

అందరి నివాసం: ఇంటి.నెం,.3/11,పాత కల్లూరు, కర్నూలుసిటి, కర్నూలు జిల్లా.

పై నెంబరు దావాలో అర్జీదారు/వాది, దావా షెడ్యూలు దాఖాల ఆస్థిలో తానే హక్కుదారుడనని సదరు అస్తి వాది స్వాధీనములూ ఉన్నదని,(2) ఒకటవ ప్రతివాది యొక్క 19-4-2007 వ తేదిన దస్తా వేజు నెం.6459/2007ను రద్దు చేయమని (3) దావా షెడ్యూలు ఆస్తిలో రెస్పాండెంట్లుగాని/ప్రతివాదులగాని వారి తరుపున మనుష్యులుగాని ప్రవేశించకుండా పర్మినెంటు ఇంజన్‌క్షన్ ఉత్తర్వు ఇప్పించమని దావా దాఖలు చేస్తూ ఇందులో యాడ్ ఇంటరిమ్ ఇన్‌జంక్షన్ ఉత్తర్వు ఇప్పించమని అర్జీదారు యొక్క హక్కును భంగం కలిగించకుండా దావా తీర్మానం జరిగే వరకు ఇప్పించమని కోరతూ అర్జీదాఖలు చేసినాడు. ఇందులో 2 నుండి 5 వరకు రెస్పాండెంట్లు/ప్రతివాదులు అయిన మీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న యెడల 18-1-2024 వ తేది ఉదయం 10.30 గంటలకు మీరు కాని మీ తరుపు అద్వకేటు ద్వారా కాని పై కోర్టులో హాజరై తెలుపుకొనగలరు. లేని యెడల సదరు అర్జీ మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

షెడ్యూలు : కర్నూలుజిల్లా, కర్నూలు మున్సిపల్ కార్పోరేషన్, జొహరాపురం గ్రామము సర్వే నెం.137,వాసవినగర్‌లోని ప్లాటు నెం.328 ఇంటి స్థలము.
తూర్పు-పడమర :40 అడుగులు. ఉత్తర-దక్షిణం:60 అడుగులు.
మొత్తంవిస్తీర్ణం :2.100 చ.అడుగులు.
తూర్పు :319బి మరియు 322 ఎ నంబరు గల ప్లాటు. పడమర : 327 నంబరు ప్లాటు.
ఉత్తరం : 319 నంబరు ప్లాటు.
దక్షిణం : 33 అడుగుల రోడ్డు

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
వాయిదా : 18-01-2024

సి.వి.శ్రీనివాసులు, సి.సురేష్,
అర్జీదారు పరం అడ్వకేట్లు, కర్నూలు.

మహారాజశ్రీ కర్నూలు ఒకటవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
ఓ.యస్.నెం.302/2023

జబ్బార్ ఖాన్ ... వాది
-వర్సెస్-
బి.రామాంజనేయులు వగైరా ... ప్రతివాదులు

1 నుండి 9 వరకు ప్రతివాదులకు దావా సమన్లు

1. బి.రామాంజనేయులు తండ్రి బి.వెంకటరాము, ప్రస్తుత నివాసం: ఎ.పి.యస్.ఇ.బి.క్వార్టర్స్, బళ్ళారి రోడ్డు,కర్నూలు సిటి.
2. యం.సమలమ్మ భర్త యం.నాగేశ్వరరావు, ఇంటి.నెం.2/22,మెయిన్ రోడ్డు, ఉలిందకొండ పోస్టు, కల్లూరు (మం),కర్నూలు జిల్లా.
3. యం.వెంకటేశ్వర్లు తండ్రి యం.ఓంకారప్ప, ఇంటి.నెం.1/3/77/2/85,నవరంగ్‌టాకీసు దగ్గర, గద్వాల.
4. సి.పద్మావతి భర్త వెంకటేశ్వరరెడ్డి, ప్రస్తుత నివాసం: ఎ.పి.యస్.ఇ.బి.క్వార్టర్స్, బళ్ళారి రోడ్డు,కర్నూలు సిటి.
5. కె.మధుసుధన్ తండ్రి కె.జగన్నాథం, బుర్దపేట, గద్వాల.
6. జి.జగన్‌మోహన్‌రెడ్డి, ఎ.ఇ., ఎ.పి.యస్.ఇ.బి.పవర్‌స్టేషన్, కర్నూలు సిటి.
7. బి.తులశమ్మ భర్త యన్.భాస్కర్,ప్రస్తుత నివాసం. తాడిపత్రి,అనంతపురం జిల్లా.
8. శ్రీమతి బోరెడ్డి బాలమ్మ భర్త లేటు బోరెడ్డి జోలిరెడ్డి, ఇంటి.నెం.87/1403-128, మారుతీ మెగాసిటి, నంద్యాల రోడ్డు,కర్నూలు.
9. బోరెడ్డి చంద్రకళాధర్‌రెడ్డి తండ్రి లేటు బోరెడ్డి జోలిరెడ్డి, ఫిజియోథెరపిస్ట్, ఇంటి.నెం.87/1403-128, మారుతీ మెగాసిటి, నంద్యాల రోడ్డు, కర్నూలు.

పై నెంబరు దావాలో వాది, దావా షెడ్యూలు దాఖాల ఆస్థిలో ప్రతివాదులగాని వారి తరుపున మనుష్యులుగాని ప్రవేశించకుండా మరియు వాది యొక్క హక్కును భంగం కలిగించకుండా ఉండులాగున, పర్మినెంటు ఇంజన్‌క్షన్ ఉత్తర్వుకోరి మరియు కోర్టు ఖర్చులు రాగోరి దావా దాఖాలు చేసినాడు. ఇందులో 1 నుండి 9 వరకు ప్రతివాదులు అయిన మీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న యెడల 08-1-2024 వ తేది ఉదయం 10.30 గంటలకు మీరు కాని మీ తరుపు అద్వకేటు ద్వారా కాని పై కోర్టులో హాజరై తెలుపుకొనగలరు. లేని యెడల సదరు దావా మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

షెడ్యూలు:-
The site situates within Kunool Dist.Kallur Sub-Division, within the Kurnool Municipal Corporation in Kallur village, in Sy.No.371. in locally called as Bonguloni Chenu,Admesures:
Eastern side :237 Feet. Western side :237 feet.
Northerenside :93 feet. Southren side :94 feet.
East : The site sold to Nazeen Begum in the same Sy.no.
West : The Site Sold to Mohammed Khan to day in the same sy.no.
North : Others Plots in the Kondaiah site,
South :10 feet wide rasta and the site of S.Sattar miah in the same Sy.No.
The site to an extent of 2462.16 Sq.yards situates within these boundaries :

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
వాయిదా : 08-01-2024

సి.వి.శ్రీనివాసులు
పి.రఘుమోహన్,
సి.సురేష్,
వాది పరం అడ్వకేట్లు, కర్నూలు.

మహారాజశ్రీ కర్నూలు ఒకటవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
ఐ.ఎ.నెం.183/2023 ఇన్ ఓ.యస్.నెం.302/2023

జబ్బార్ ఖాన్ ...అర్జీదారు/వాది
-వర్సెస్-
బి.రామాంజనేయులు వగైరా ...రెస్పాండెంట్లు/ప్రతివాదులు

1 నుండి 9 వరకు రెస్పాండెంట్లు/ప్రతివాదులకు ఆర్డర్ 39 రూలు 1మరియు 2 సి.పి.సి ప్రకారం నోటీసులు

1. బి.రామాంజనేయులు తండ్రి బి.వెంకటరాము, ప్రస్తుత నివాసం: ఎ.పి.యస్.ఇ.బి.క్వార్టర్స్, బళ్ళారి రోడ్డు,కర్నూలు సిటి.
2. యం.సమలమ్మ భర్త యం.నాగేశ్వరరావు, ఇంటి.నెం.2/22,మెయిన్ రోడ్డు, ఉలిందకొండ పోస్టు, కల్లూరు (మం),కర్నూలు జిల్లా.
3. యం.వెంకటేశ్వర్లు తండ్రి యం.ఓంకారప్ప, ఇంటి.నెం.1/3/77/2/85,నవరంగ్‌టాకీసు దగ్గర, గద్వాల.
4. సి.పద్మావతి భర్త వెంకటేశ్వరరెడ్డి, ప్రస్తుత నివాసం: ఎ.పి.యస్.ఇ.బి.క్వార్టర్స్, బళ్ళారి రోడ్డు,కర్నూలు సిటి.
5. కె.మధుసుధన్ తండ్రి కె.జగన్నాథం, బుర్దపేట, గద్వాల.
6. జి.జగన్‌మోహన్‌రెడ్డి, ఎ.ఇ., ఎ.పి.యస్.ఇ.బి.పవర్‌స్టేషన్, కర్నూలు సిటి.
7. బి.తులశమ్మ భర్త యన్.భాస్కర్,ప్రస్తుత నివాసం. తాడిపత్రి,అనంతపురం జిల్లా.
8. శ్రీమతి బోరెడ్డి బాలమ్మ భర్త లేటు బోరెడ్డి జోలిరెడ్డి, ఇంటి.నెం.87/1403-128, మారుతీ మెగాసిటి, నంద్యాల రోడ్డు,కర్నూలు.
9. బోరెడ్డి చంద్రకళాధర్‌రెడ్డి తండ్రి లేటు బోరెడ్డి జోలిరెడ్డి, ఫిజియోథెరపిస్ట్, ఇంటి.నెం.87/1403-128, మారుతీ మెగాసిటి, నంద్యాల రోడ్డు, కర్నూలు.

పై నెంబరు దావాలో అర్జీదారు/వాది, దావా షెడ్యూలు దాఖాల ఆస్థిలో ప్రతివాదులగాని వారి తరుపున మనుష్యులుగాని ప్రవేశించకుండా మరియు అర్జీదారు/వాది యొక్క హక్కును భంగం కలిగించకుండా ఉండులాగున, పర్మినెంటు ఇంజన్‌క్షన్ ఉత్తర్వుకోరి దావా దాఖలు చేస్తూ ఇందులో యాడ్ ఇంటరిమ్ ఇన్‌జంక్షన్ ఉత్తర్వుకోరి అర్జీదాఖలు చేసినాడు.ఇందులో 1 నుండి 9 వరకు రెస్పాండెంట్లు/ప్రతివాదులు అయిన మీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న యెడల 08-1-2024 వ తేది ఉదయం 10.30 గంటలకు మీరు కాని మీ తరుపు అద్వకేటు ద్వారా కాని పై కోర్టులో హాజరై తెలుపుకొనగలరు. లేని యెడల సదరు అర్జీ మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

షెడ్యూలు:-
The site situates within Kunool Dist.Kallur Sub-Division, within the Kurnool Municipal Corporation in Kallur village, in Sy.No.371. in locally called as Bonguloni Chenu,Admesures:
Eastern side :237 Feet. Western side :237 feet.
Northerenside :93 feet. Southren side :94 feet.
East : The site sold to Nazeen Begum in the same Sy.no.
West : The Site Sold to Mohammed Khan to day in the same sy.no.
North : Others Plots in the Kondaiah site,
South :10 feet wide rasta and the site of S.Sattar miah in the same Sy.No.
The site to an extent of 2462.16 Sq.yards situates within these boundaries :

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
వాయిదా : 08-01-2024

సి.వి.శ్రీనివాసులు
పి.రఘుమోహన్,
సి.సురేష్,
అర్జీదారు పరం అడ్వకేట్లు, కర్నూలు.

వికలాంగులకు అండగా జగనన్న ప్రభుత్వం

- ఆలూరు మార్కెట్ యార్డు ఛైర్మన్ గుమ్మనూరు నారాయణ

ప్రజాశక్తి - చిప్పగిరి

వికలాంగులకు, వృద్ధులకు జగనన్న ప్రభుత్వం అండగా నిలుస్తోందని, వారికి ఆర్థిక భరోసా కల్పిస్తున్న ఏకైక ప్రభుత్వం జగనన్న ప్రభుత్వమేనని ఆలూరు మార్కెట్ యార్డు ఛైర్మన్ గుమ్మనూరు నారాయణ తెలిపారు. మంగళవారం చిప్పగిరిలోని మండల కార్యాలయంలో అస్పిరేషనల్ బ్లాక్ కార్యక్రమంలో భాగంగా వికలాంగులకు, వృద్ధులకు కంటి పరీక్షలు, చెవుడు, కాలు విరిగిపోయిన వారికి, పలు రకాల వైద్య పరీక్షలను కర్నూలు నుంచి వచ్చిన ప్రత్యేక డాక్టర్లు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వైద్య పరీక్షల అనంతరం అవసరం ఉన్న వికలాంగులందరికీ కృత్రిమ పరికరాలను ప్రభుత్వం అందించేందుకు ఉన్నతాధికారులకు సిఫారసు చేస్తారని తెలిపారు. ఈ వైద్య పరీక్షల వల్ల వికలాంగులకు పర్సెంటేజ్‌ను బట్టి పింఛను ప్రభుత్వం అందజేస్తుందని చెప్పారు. వచ్చే జనవరి నుంచి కూడా వికలాంగులకు, వృద్ధులకు ప్రభుత్వం మరింత ఆదుకోవాలని, మానవత దృక్పథంతో పింఛన్లను పెంచుతుందని తెలిపారు. ఎంపిడిఒ కొండయ్య, ఇఒఆర్‌డి బాలన్న, సీనియర్ అసిస్టెంట్ శ్రీరాములు, జూనియర్ అసిస్టెంట్ ప్రకాష్, అస్పిరేషనల్ బ్లాక్ అధికారి నరసింహులు, అసెంబ్లీ బూత్ కన్వీనర్ రాజన్న పాల్గొన్నారు. గుమ్మనూరు గ్రామానికి చెందిన తలారి హనుమంతు కుమార్తె వివాహానికి మార్కెట్ యార్డు ఛైర్మన్ గుమ్మనూరు నారాయణ రూ.10 వేల ఆర్థిక సహాయం అందించి, నూతన వస్త్రాలను అందించారు. తలారి హనుమంతు కుటుంబం కృతజ్ఞతలు తెలిపారు. అలాగే 43 మంది వికాంగులకు దాదాపు రూ.9.69 లక్షల విలువ చేసే పరికరాల పంపిణీకి సిఫారసు చేశారు. ఆయా పరికరాలను లింబ్కో కంపెనీ వారు జనవరి మాసాంతంలోపు ఉచితంగా అందజేస్తారు.



కార్యక్రమంలో పాల్గొన్న గుమ్మనూరు నారాయణ

ల్యాండ్ టైటిలింగ్ చట్టంపై అపోహలు తొలగించాలి

- భూ న్యాయ నిపుణులు సునీల్ కుమార్

ప్రజాశక్తి - ఆదోని

రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ల్యాండ్ టైటిలింగ్ చట్టంపై ఉన్న అపోహలను తొలగించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని భూ న్యాయ నిపుణులు సునీల్ కుమార్ తెలిపారు. మంగళవారం ఆదోనిలోని రోషన్ గార్డెన్‌లో ఆదోని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సెమినార్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ చట్టం వల్ల రానున్న కాలంలో చాలా మార్పులు రానున్నాయని ఆయన తెలిపారు. ఇతర బార్ అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ... ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి స్పష్టమైన విధానాన్ని రూపొందించి అమలు చేయాలని తీర్మానం చేశారు. ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ మెంబర్ రవిగువేరా మాట్లాడుతూ... త్వరలో ఈ చట్టంపై ప్రజా ప్రయోజన వ్యాజ్యం వేస్తామన్నారు. సీనియర్ న్యాయవాదులు మన్సూర్ అహ్మద్, మజహర్ ఉల్ హక్, వైఆర్.మల్లికార్జున, విరుపాక్షి రెడ్డి, రామిరెడ్డి, అనిత, లలిత పాల్గొన్నారు. **ఎమ్మిగనూరు**లో ఆదోని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఎమ్మిగనూరు బార్ అధ్యక్షులు వెంకటేశ్వర రెడ్డి, కెఎమ్‌డి.హక్. జగదీశ్ గౌడ్, మురళీ కృష్ణ, గురురాజా రావు, సైఫుల్లా, మారుతీ, రామ ప్రసాద్, బాష, వెంకట రమణ, విజయ్ కుమార్, తిమ్మప్ప, శేషప్ప, లింగమూర్తి, నాగనాథ్ రెడ్డి, రామకృష్ణ, నారాయణ, నర్సిరెడ్డి, రఘురామ్, సల్మాన్, సామేల్ పాల్గొన్నారు.

పేదల పక్షపాతి జగన్ : వైసిపి

ప్రజాశక్తి - ఆదోని

ప్రజా సంకల్ప యాత్రలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పేదల పక్షపాతిగా నిలిచిందని మున్సిపల్ ఛైర్మన్ శాంత, వైస్ ఛైర్మన్ నరసింహులు, జెసిఎస్ పట్టణ కన్వీనర్ వెల్లాల మధుసూదన్ శర్మ తెలిపారు. మంగళవారం ఆదోనిలోని 25వ వార్డులో కౌన్సిలర్ కృష్ణవేణి అధ్యక్షతన 'ఎపికి జగనే ఎందుకు కావాలి' నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. నవరత్న పథకాలు పేదల కష్టాలను తీరుస్తూ పేద, బడుగు, బలహీన వర్గాలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలకు అండగా నిలుస్తున్నాయని తెలిపారు. ఓర్వలేని ప్రతిపక్షాలు విషపు రాతలు రాస్తూ జగన్మోహన్ రెడ్డిపై బురదజల్లే కుట్రలు పన్నుతున్నాయని విమర్శించారు. ప్రజల ఆశీస్సులతో 2024లో మళ్లీ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అవుతారని ధీమా వ్యక్తం చేశారు. వార్డు కన్వీనర్లు గోవిందరాజు, రాఘవేంద్ర, మల్లికార్జున, శివ, నరసింహ, అంజి, లాలప్ప పాల్గొన్నారు. **దేవనకొండ** మండలంలోని తెర్నేకల్ గ్రామంలో 'ఎపికి జగనే ఎందుకు కావాలి' నిర్వహించారు. ముందుగా వైసిపి జెండాను ఆవిష్కరించి గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు. జడ్‌పిటిసి కిట్టు, ఎంపిపి భర్త లుముంబ, వైసిపి మండల కన్వీనర్ కప్పట్రాళ్ల మల్లికార్జున, సర్పంచి అరుణ్ కుమార్, జెసిఎస్ మండల కోఆర్డినేటర్ రాజారెడ్డి మాట్లాడారు. సంక్షేమ పథకాల కింద గ్రామ సచివాలయం 1, 2 పరిధిలో రూ.56.92 కోట్ల లబ్ధి పొందినట్లు తెలిపారు. ఎంపిడిఒ గౌరీ దేవి, ఇఒఆర్‌డి సూర్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి రాముడు, వైసిపి నాయకులు రాఘవేంద్ర, చాప ఈరన్న, పాలకుర్తి ప్రతాప్, పులి నరేష్ పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న ప్రిన్స్ వహాబ్

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

వృద్ధుని ఆదుకున్న వహాబ్

కుటుంబ పోషణ కోసం తోపుడు బండిపై పాత సామాన్లకు కొత్త సామాన్ల వ్యాపారం చేస్తున్న ఓ వ్యక్తి మంగళవారం పట్టణంలోని వీవర్స్ కాలనీ ఇండివిలేజ్ వద్ద బండితో వెళ్తూ ఉన్నట్టుండి కింద పడిపోయారు. అదేసమయంలో అటుగా వెళ్తున్న పట్టణానికి చెందిన ఎఆర్ స్పోర్ట్స్ షాప్ యజమాని ప్రిన్స్ వహాబ్ మినరల్ వాటర్ బాటిల్ కొనుగోలు చేసి వెంటనే నీళ్లతో అతని ముఖాన్ని కడిగి అతనికి సపర్యలు చేసి మరోసారి తనలో ఉన్న మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ ఘటన జరిగినప్పుడు అటుగా చాలా మంది చూస్తూ వెళ్లిపోడం బాధాకరమని ప్రిన్స్ వహాబ్ ఆవేదన వ్యక్తం చేశారు. కోలుకున్న వృద్ధుడు 'నీవు ఎవరో తెలీదు' అంటూ కృతజ్ఞత భావం వ్యక్తం చేశారు. పొట్టకూటి కోసం తిరగాల్సి వస్తుందని పొట్టకు చేతులు చూపించారు.

'పంచాయతీరాజ్ జిల్లా సదస్సును జయప్రదం చేయండి'

ప్రజాశక్తి - ఆదోని

కడపలో జరిగే రాయలసీమ జిల్లాల పంచాయతీ రాజ్ సదస్సును జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిర్రు ప్రతాప్ రెడ్డి, సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు వాడపల్లి లక్ష్మీ ముత్యాలరావు, ఉపాధ్యక్షులు ఎన్.లెనిన్ బాబు కోరారు. మంగళవారం ఆదోనిలో సర్పంచి కె.లక్ష్మన్న అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం దొంగిలించి దారి మళ్లించిన 14, 15వ ఆర్థిక సంఘం నిధులను తిరిగి సర్పంచుల ఖాతాలో జమ చేసేంత వరకు పోరాటాన్ని కొనసాగించాలన్నారు. ఆదోని నియోజకవర్గంలోని ప్రతి గ్రామం నుంచి ప్రజల చేత ఎన్నుకోబడిన స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులైన వార్డు మెంబర్ నుంచి జడ్‌పిటిసి వరకు, మాజీలు కడపలో జరిగే పంచాయతీరాజ్ సదస్సుకు తరలిరావాలని కోరారు. కర్నూలు జిల్లా పంచాయతీ రాజ్ ఛాంబర్ నాయకులు మహబూబ్ బాష, సర్పంచులు లక్ష్మన్న, కె.శివప్ప, రాజు, జీవన్న, గోవిందు పాల్గొన్నారు.

జూదరులు అరెస్టు

ప్రజాశక్తి - హొళగుంద

హొళగుంద ఊరి బయట కొండల్లో పేకాట ఆడుతున్న పది మందిని అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. మంగళవారం వారు మాట్లాడారు. జూదరులను అరెస్టు చేసి వారి వద్ద ఉన్న 9 మోటర్ బైకులను సీజ్ చేసినట్లు తెలిపారు. రూ.27,530ను సీజ్ చేసి, కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

IN THE COURT OF THE HON'BLE IVth.Addl. DISTRICT JUDGE : CUM: MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL :: KURNOOL.
M.V.O.P. No.425/2021.

Nenavath Gujji Bai ..... Petitioner
Versus
1.B.Kumara Swamappa.
2 IFFCO–TOKIO General Insurance Co. Ltd
3.G.Nagendra Prasad ....Respondents.

Respondent No. 3

3. G.Nagendra Prasad, S/o G.Chinna Venkata Ramudu, Aged 22years, Hindu, R/o H.No 9/33, Venkatareddy Colony, Peapully Mandal, Kurnool Dist.518221.

Where as the petitioners has filed said case against you for compensation under M.V. Act. If you have any objections for the same may appear either in person or through advocate on 28-12-2023 at 10-30 A.M. before the said court, failing which the matter will be decided in your absence.

Sri.M.L.Srinivasa Reddy,
Advocate for petitioner,
CellNo. 9440290266
Kurnool Dist. A.P.

KURNOOL MUNICIPAL CORPORATION
e-Procurement Notice

Tender Notice No.61-1 to 61-4/General Funds/EE&SE/Knl/23-24, dt.11-12-2023 (3 days Short Tender) & Tender Notice No.61-5 to 61-11/General Funds/EE&SE/Knl/23-24, dt. 11-12-2023 (7 days Short Tender) & Tender Notice No. 61-12 to 61-14/General Funds/EE&SE/Knl/23-24, dt. 11-12-2023 & Tender No. 13-1 to 13-9/GGMP Funds/EE&SE/Knl/23-24, dt. 11-12-2023 (3 days Short Tender)

Name of the Scheme	General Funds/MP Lads (3days short Tender)	General Funds (7days short Tender)	General Funds
No. of Works	04/09	07	03
Bid document download starting date	13/12/2023 at 5:30 P.M.	14/12/2023 at 5:30 P.M.	14/12/2023 at 5:30 P.M.
Bid document download end date	16/12/2023 at 4:00 P.M.	22/12/2023 at 4:00 P.M.	02/01/2024 at 4:00 P.M.
Last Date & Time for receipt of Bids	16/12/2023 at 5:00 P.M.	22/12/2023 at 5:00 P.M.	02/01/2024 at 5:00 P.M.
Commerical Bid Opening Date	16/12/2023 at 5:30 P.M.	22/12/2023 at 5:30 P.M.	02/01/2024 at 5:30 P.M.

Further details and Corrigendum can be seen @ e-procurement market place at www.tender.eprocurement.gov.in. A.Bhargav Teja, I.A.S., Commissioner, Kurnool Municipal Corporation, Kurnool. For contact 9849908497, 9849908470

Sd/- A. BHARGAV TEJA, I.A.S.,
Commissioner,
Kurnool Municipal Corporation, Kurnool.

పూడిచెర్లలో ఇంటింటి ప్రచారం చేస్తున్న టిడిపి పాణ్యం ఇన్చార్జి గౌరు చరిత రెడ్డి

రాష్ట్రంలో రాక్షస పాలన : గౌరు చరిత

ప్రజాశక్తి - కర్నూలు హాస్పిటల్

రాష్ట్రంలో రాక్షస పాలన సాగిస్తున్న వైసిపి ప్రభుత్వాన్ని రాబోయే ఎన్నికల్లో గద్దె దించుదామని టిడిపి పాణ్యం ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి ప్రజలను కోరారు. మంగళవారం ఓర్వకల్లు మండలం పూడిచెర్ల గ్రామంలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో ఇంటింటికీ తిరిగి చంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కే శివుడు, పి తిరుపాల్, కే ప్రకాశం, జి పుల్లారెడ్డి, పాణ్యం తిరుపాల్, బంగి మహబూబ్ బాషా, సుబ్బరాయుడు, ఐటిడిపి మదు శేఖర్, షేక్ షావలి, మండల అధ్యక్షుడు గోవింద్ రెడ్డి, పార్లమెంట్ ఉపాధ్యక్షుడు మోహన్ రెడ్డి, నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు బ్రహ్మానంద రెడ్డి నాగిరెడ్డి, మండల నాయకులు లక్ష్మీకాంత రెడ్డి, నాగ మల్లేష్, మండల తెలుగు యువత అధ్యక్షుడు సామన్నగారి రామ చంద్రుడు, నియోజకవర్గ మైనారిటీ నాయకులు ఖాజామియా, కాల్వ రజాక్ బాషా, శంషుద్దీన్, సర్వార్, జాకీర్ హుస్సేన్, షేరు, వడ్డ బాషా, మండల ఐటిడిపి అయూబ్ బాషా, సోమయాజులపల్లె సంజీవ, హరి, జనసేన సైనికులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - వెల్దుర్తి

అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికే దక్కుతుందని, 2024 ఎన్నికల్లోనూ గెలవాల్సిన అవసరం ఉందని పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ అన్నారు. మంగళవారం వెల్దుర్తి సచివాలయం-1 పరిధిలో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం చేసిన పథకాల అమలును వివరించారు. అంతకుముందు సచివాలయం వద్ద సర్పంచి ముత్యాల శైలజ, మండల కన్వీనర్ రవి రెడ్డి, జెడ్పిటిసి దాడెపోగు సుంకన్న, సచివాలయం కన్వీనర్ల కలిసి ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ డిస్ ప్లే బోర్డును ఆవిష్కరించారు. అనంతరం మెయిన్ రోడ్ లో పార్టీ నాయకులతో కలిసి జెండాను ఆవిష్కరించారు.

నూతన గ్రంధాలయ భవనానికి శ్రీకారం

- జిల్లా గ్రంధాలయ చైర్మన్ సుభాష్ చంద్రబోస్

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్

నందికొట్కూరు పట్టణంలో పాత గ్రంధాలయ భవనం స్థానంలో రూ.50 లక్షలతో నూతన భవన నిర్మాణం చేపడుతున్నట్లు జిల్లా గ్రంధాలయ చైర్మన్ సుభాష్ చంద్రబోస్ తెలిపారు. నందికొట్కూరు మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డితో కలిసి మంగళవారం గ్రంధాలయాన్ని పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎన్నో రోజులుగా నందికొట్కూరు పట్టణంలో గ్రంధాలయం శిథిలావస్థలో ఉండటంతో యువకులు, విద్యార్థులు నిరుద్యోగులు, ప్రజలు ఇబ్బందులు పడుతు ఉండటంతో ప్రభుత్వం గ్రంథాలయ శాఖ ద్వారా నూతన భవనానికి నిధులు మంజూరు చేయడం జరిగిందని వారు తెలిపారు. అనంతరం గ్రంధాలయ పరిసరాల్లో ఉన్న కంప చెట్లను, పాత బంకులను జెసిబి సహాయంతో తొలగించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ రౌవుఫ్, నందికొట్కూరు గ్రంధాలయ అధికారి ఎం మురళీధర్ తదితరులు పాల్గొన్నారు.

కంటి సమస్యలను అశ్రద్ధ చేయరాదు

- కంటి వైద్య నిపుణురాలు డాక్టర్ స్వాతి

ప్రజాశక్తి - కర్నూలు కార్పొరేషన్

కంటి సమస్యలను అశ్రద్ధ చేయరాదని కంటి వైద్య నిపుణురాలు డాక్టర్ స్వాతి తెలిపారు. కర్నూలు నగరంలో ఈ నెల 15, 16, 17 తేదీల్లో అఖిలభారత కిసాన్ సభ జాతీయ కౌన్సిల్ సమావేశాలు జరుగుతున్న సందర్భంగా మంగళవారం కర్నూలు నగరంలోని 24వ వార్డులో కంటి సమస్యలు-అవగాహన సదస్సు సిపిఎం లక్ష్మీనగర్ వార్డు నాయకులు వి.వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథిగా డాక్టర్ స్వాతి పాల్గొని మాట్లాడారు. అందరికీ కంటి అద్దాలు ఎందుకు అవసరమవుతున్నాయో పరిశీలించగా ఎక్కువ సమయం సెల్‌ఫోన్, టీవీ చూడటం, కంప్యూటర్ వాడటం వల్ల వస్తున్నట్లు తేలిందన్నారు. చూసే సమయంలో కనురెప్ప కొట్టకుండా చూడటం వలన కన్నుకు అలసట వచ్చి కళ్లద్దాలు పెట్టుకోవల్సి వస్తుందని తెలిపారు. పిల్లలకు కొన్నాళ్లు ఉన్నవారు వెంటనే డాక్టర్‌ను సంప్రదించాలన్నారు. షుగర్ ఉన్నవారు కంటిని నిర్లక్ష్యం చేయకూడదన్నారు. కంటిలోని తడి ముక్కు ద్వారా పోవటానికి నాళం ఉంటుందని, ఆ నాళం మూసుకుపోయినపుడు కంట్లో నీళ్లు కారిపోతుంటాయని తెలిపారు. కంటికి శుక్లం50 సంవత్సరాలు దాటిన వారికి వస్తుంటాయని, డాక్టర్ దగ్గర పరీక్ష చేసుకొని సరియైన వైద్యం చేయించుకోవాలన్నారు. వి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మనిషికి కన్ను ఎంత ముఖ్యమో ప్రతి మనిషికి, దేశానికి రైతు అంతే ముఖ్యమన్నారు. అలాంటి రైతు ఆత్మహత్యకు గురవుతున్నాడంటే పాలకుల విధానాలే కారణం కాదన్నారు. రైతుల సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాడే ఆలిండియా కిసాన్ సభ జాతీయ సమావేశాలు కర్నూల్లో మొట్టమొదటి సారిగా జరుగుతున్నాయని, ఈ నెల 15వ తేదీ సాయంత్రం 4 గంటలకు పాత బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం ముందు జరుగు బహిరంగ సభలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. సదస్సులో సి.మంజుల, వి.రాధిక, కె.ఊర్మిళ, బి.హైమవతి, కె.సరితా, చిట్టి, తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డాక్టర్ స్వాతి

దొంగలు బాబోయ్... దొంగలు

- నగరంలో ఐదు ప్రాంతాల్లో చోరీలు

- చేధించే పనిలో క్లూస్ టీం, క్రైమ్ పార్టీలు

ప్రజాశక్తి - కర్నూలు క్రైమ్

కర్నూల్ నగరంలో దొంగలు హల్ చల్ చేస్తున్నారు. ఒకే రోజులో సుమారు ఐదు ప్రాంతాల్లో దొంగతనాలు జరిగాయి. 2వ, 4వ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ దొంగతనాలు చోటు చేసుకున్నాయి. కర్నూల్ నగరంలో సోమవారం తెల్లవారుజామున సుమారు రెండున్నర గంటల నుంచి మూడు గంటల సమయంలో రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధి వెంకటరమణ కాలనీ మెయిన్ రోడ్ లో ఉన్న ప్రసన్న మెడికల్ అండ్ జనరల్ స్టోర్స్ షట్టర్ తాళాలను పగులగొట్టి సుమారు రూ. 40 వేల నుంచి రూ.50 వేలు ఎత్తుకెళ్లారు. ఇదే దారిలో అశోక్ నగర్ సమీపంలో ఉన్న ఓ సూపర్ మార్కెట్లోనూ దొంగతనం చేశారు. రూ. 20 వేలు నగదు, సిసి పుటేజ్ హార్డ్ డిస్కులను దొంగిలించారు. బాధితులు రెండవ పట్టణంలో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. నాల్గో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో వెంకటరమణ కాలనీ మెయిన్ రోడ్డులోని నిర్వహిస్తున్న కార్తికేయ మెడికల్ షాపులో రూ. 56,000 నగదు, మొబైల్ ఫోను దొంగిలించారు. యజమాని సురేష్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు ఘటన స్థలాన్ని పరిశీలించి సిసి కెమెరా ఫుటేజ్‌ని స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనలో ఓ యువకుడు మంకీ క్యాప్ ధరించి షెటర్లు రాడుతో పగులగొట్టి లోపలికి ప్రవేశించి దొంగతనం చేసిన దృశ్యాలు స్పష్టంగా కనిపించాయి. ఇదే తరుణంలో సంతోష్ నగర్‌లోని టాటా మోటార్స్ సమీపంలో తాళం వేసి ఉన్న ఇంటి తాళం పగులగొట్టి దొంగ తనానికి పాల్పడినట్లు తెలుస్తోంది. గుత్తి పెట్రోల్ బంకు వెనుక రాందాస్ నగర్‌లో మరో ఇంటిలో దొంగతనం చోటు చేసుకున్నట్లు సమాచారం. అన్ని ఘటనలపై పోలీసులు సమాచారం అందుకొని హుటాహుటిన మంగళవారం ఉదయం చేరుకొని పరిశీలించారు. క్రైమ్ పార్టీ పోలీసులు, క్లూస్ టీం దొంగల వేలిముద్రలను సేకరించే పనిలో నిమగ్నమయ్యారు.

కార్తీక్ మెడికల్ షాపులో దొంగల వేలిముద్రలను సేకరిస్తున్న క్లూస్ టీం

న్యాయవాదులూ రైతు బిడ్డలే..

- ఎపి భూ హక్కుల చట్టంను రద్దు చేయాలి

- న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో రిలే దీక్షలు

ప్రజాశక్తి - కర్నూలు అగ్రికల్చర్ : న్యాయవాదులు కూడా రైతు బిడ్డలేనని, రైతుల కష్టాలు, సమస్యలు సైతం తెలుసని, ఎపి భూ హక్కుల చట్టం 2022, 512ను రద్దు చేయాలని ఐలు రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.వెంకటస్వామి, సిపిఐ నగర కార్యదర్శి రామకృష్ణ రెడ్డి, నగర సహాయ కార్యదర్శి మహేష్, సీనియర్ న్యాయవాదులు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక ధర్నా చౌక్‌లో కర్నూలు జిల్లా న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో రిలే దీక్షలను ఐలు జిల్లా నాయకులు రవి అధ్యక్షతన రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏపిలో భూ హక్కుల చట్టంలో కేంద్ర ప్రభుత్వం చెప్పిందే రాష్ట్ర ప్రభుత్వం చేస్తుందని తెలిపారు. ఈ హక్కు వల్ల దళితులు, గిరిజనులు, రైతుల హక్కులను హరిస్తున్నారన్నారు. ఇనాం భూములు, దేవదాయ, గ్రామకంఠం భూములు కాజేయడం కోసమే ఈ చట్టం చేశారన్నారు. ఈ చట్టాన్ని రద్దు చేసేదాక న్యాయ వాదులుగా పోరాటం చేస్తామన్నారు. కార్యక్రమంలో ప్రజానాట్యమండలి నాయకులు నాగరాజు, న్యాయవాదులు పాల్గొన్నారు.

రీ సర్వే ప్రక్రియ పారదర్శకంగా చేపట్టాలి

ప్రజాశక్తి - రుద్రవరం : భూ రీ సర్వే ప్రక్రియ నిర్ణీత గడువులోపే పారదర్శకంగా చేపట్టాలని తహాశీల్దార్ రవీంద్ర ప్రసాద్ వీఆర్వోలు సర్వేయర్లకు సూచించారు. స్థానిక తహాశీల్దార్ కార్యాలయంలో భూ రీ సర్వే రెవెన్యూ పరిపాలన విభాగం అంశాలకు సంబంధించి వీఆర్వోలు సర్వేర్లతో మంగళవారం తహాశీల్దార్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానంగా భూ రీసర్వే కు సంబంధించి ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పారదర్శకంగా సర్వే చేపట్టి సర్వే పూర్తయిన అనంతరం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రైతులకు సంబంధించిన పట్టాదారు పాస్ బుక్కులు ఎటువంటి చిక్కులు రాకుండా రైతులకు అందజేయాలన్నారు. రెవెన్యూ పరిపాలన విభాగానికి సంబంధించి సమయానుకూలంగా పనులు పూర్తి చేయాలని నిర్ణీత సమయానికి దరఖాస్తులు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ప్రజలకు రైతులకు అందుబాటులో ఉంటూ సమస్యలపై వచ్చే ప్రజలు రైతులతో సామరస్యంగా పరిష్కరించే దిశగా కృషి చేయాలని సిబ్బందికి సూచించామన్నారు. ఈ సమావేశంలో ఈ సర్వే డిప్యూటీ తహసిల్దార్ మహబూబ్ బాషా వీఆర్వోలు సర్వేయర్లు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

15న బహిరంగ జయప్రదం చేయండి : సిఐటియు

ప్రజాశక్తి - గూడూరు

ఈ నెల 15, 16, 17 తేదీలలో కర్నూల్‌లో జరిగే అఖిల భారత కిసాన్ సభ జాతీయ కౌన్సిల్ జరిగే ప్రదర్శన, బహిరంగ సభను జయప్రదం చేయాలని సిఐటియు డివిజన్ కార్యదర్శి మోహన్ కోరారు. మంగళవారం గూడూరులో ఏఐకేఎస్ జాతీయ కౌన్సిల్ సమావేశాల కరపత్రాలను ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలిండియా కిసాన్ సభ జాతీయ కౌన్సిల్ సమావేశానికి ఢిల్లీలో సంవత్సరం పాటు ఉద్యమం నడిపిన రైతు సంఘాల నేతలందరూ వస్తున్నారని తెలిపారు. ఈ కౌన్సిల్ సమావేశం జయప్రదం కోసం ఈ నెల 15న కర్నూల్‌లోని సుందరయ్య జంక్షన్ నుండి పాత బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వరకు రైతులతో మహా ప్రదర్శన, బహిరంగ సభ ఉంటుందని తెలిపారు. ఈ ప్రదర్శన, బహిరంగ సభలో రైతులు, కార్మికులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో దానమన్న, పెద్ద సుధాకర్, చిన్న సుధాకర్, హమాలీ కృపానందం, సురేష్, అబ్రహం, ఏసేపు, కార్మికులు పాల్గొన్నారు.

కరపత్రాలను విడుదల చేస్తున్న నాయకులు, రైతులు, కార్మికులు

పార్లమెంట్‌లో ఎంపి సంజీవ్ కుమార్ ప్రశ్నలు

- కేంద్ర మంత్రి అర్జున్ ముండా సమాధానం

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

కర్నూలు ఎంపి డాక్టర్ సంజీవ్ కుమార్ పార్లమెంట్‌లో మంగళవారం పలు ప్రశ్నలు సంధించారు. వాటికి కేంద్ర మంత్రి అర్జున్ ముండా సమాధానాలు ఇచ్చారు. "ఉద్యాన పంటలలో మన వాటా వాస్తవాన్ని భారత ప్రభుత్వం గుర్తించిందా?" అని ఎంపి అడిగిన ప్రశ్నకు భారత ప్రభుత్వం తీసుకున్న అనేక చర్యల వలన ప్రస్తుతం భారతదేశం 351.92 మిలియన్ టన్నుల ఉద్యాన ఉత్పత్తులను ఉత్పత్తి చేస్తూ ఉన్నది. ఇది ప్రపంచంలో పండ్ల మరియు కూరగాయలు ఉత్పత్తిలో 11.38 శాతం వాటాతో రెండవ స్థానంలో ఉన్నదని మంత్రి సమాధానం ఇచ్చారు. భారతదేశం యొక్క వాణిజ్య వాటాను పెంచడానికి రూపొందించిన పాలసీ వివరాలు తెలుపాలని ఎంపి కోరగా...ప్రపంచ వాణిజ్యంలో భాగస్వామ్యం సాధించడానికి ప్రాసెస్ చేయబడిన ఆహార ఉత్పత్తుల ఎగుమతి, ఫాస్ట్ ఫుడ్స్ ఎగుమతి చేయటానికి ఆర్థిక సహాయం అందిస్తూ , ప్రత్యక్షంగా వాణిజ్య సదస్సులు నిర్వహిస్తూ, ఎగుమతులు పెంచడానికి అమ్మకందారుల సమావేశాలు, ఎగుమతి ప్రమోషన్ ఫోరంలో ఏర్పాటు చేస్తున్నామని, పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తూ ఎగుమతిదారులుగా తీర్చిదిద్దడానికి అన్ని చర్యలు తీసుకున్నామని మంత్రి తెలిపారు. రైతులు తగిన నిల్వ సౌకర్యాలు , రవాణా సదుపాయాలు లేని పరిస్థితులు ఎదుర్కొంటు ఉన్నందున వాటిని నివారించడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఏమిటి అని ఎంపి ప్రశ్న అడగ్గా భారత ప్రభుత్వం హార్టికల్చర్ యొక్క సమగ్ర అభివృద్ధి కోసం నేషనల్ హార్టికల్చర్ బోర్డు ఏర్పాటు చేసి పండ్లు, కూరగాయలు, దుంప పంటలు, సుగంధ ద్రవ్యాలు మొదలగు ఉత్పత్తుల నిలువ ఉంచడం కోసం కోల్డ్ స్టోరేజ్ లు నిర్మించడానికి దేశంలో రాయితీతో నిర్మించడం కోసం కోసం వివిధ క్రెడిట్ లింక్ బ్యాంకుల ద్వారా ఆర్థిక సహాయం అందిస్తూ, పిఎం కిసాన్ సంపద యోజన ద్వారా, ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల మంత్రిత్వ శాఖ ద్వారా కోల్డ్ చైన్ ఫుడ్ ప్రాసెసింగ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాట్లు చేయిస్తూ రైతులకు కావలసిన సహాయ సహకారాలు అందిస్తున్నట్లుగా మంత్రి తెలిపారు. "ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఒకటిగా ఆవిర్భ విస్తున్నదని ప్రభుత్వానికి తెలియదా? ఉద్యాన పంటలపై ఎపి అనుసరిస్తున్న విధానాలను దేశం అంతటా పునరావృతం చేయాలని ప్రభుత్వం యోచిస్తోందా?" అని ఎంపి ప్రశ్నించగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ఒకటిగా ఎదుగుతుందని కేంద్ర ప్రభుత్వానికి తెలుసునని, హార్టికల్చర్ హబ్బులు, హార్టికల్చర్ పంటలు ఉత్పత్తి ఆంధ్రప్రదేశ్ లో 276.98 లక్షల మెట్రిక్ టన్నులుగా ఉందని, ఈ విషయంలో డాక్టర్ వైయస్సార్ విజ్ఞాన విశ్వవిద్యాలయం దృష్టిసారించి డ్రోన్లు ఉపయోగించి, రోబోటిక్స్ ఉపయోగించి, సాంకేతిక పరిజ్ఞానాన్ని వాడుకుంటూ హార్టికల్చర్, వ్యవసాయంలో చాలా పురోగతి సాధించిందని మంత్రి తెలిపారు.

కేంద్ర పథకాలను ప్రజల్లో తీసుకెళ్తాం

- బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీరామ్ గౌడ్

ప్రజాశక్తి - తుగ్గలి : కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు శ్రీరామ్ గౌడ్ అన్నారు. మంగళవారం ఆయన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ పేద ప్రజల ఆరోగ్యం కోసం ఇటీవల ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భారత్ ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన పథకాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తామన్నారు. ఈ పథకం వల్ల ప్రతి ఒక్కరు రూ.5 లక్షల వరకు ఉచిత వైద్య సేవలు అన్ని కార్పొరేట్ ఆసుపత్రులలో పొందవచ్చని తెలిపారు. సుకన్య సమృద్ధి యోజన పథకం, ప్రధాన మంత్రి ఆవాస్ యోజన గ్రామీణ పథకం కింద పేదలకు ఇల్లు, ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా, ఉజాల యోజన కింద ఎల్ఈడి బల్బులు పంపిణీ, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకం, పేదలకు ఉచిత బియ్యం ఉచితంగా పంపిణీ తదితర పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సుద్ద కాల్వ సమస్యను పరిష్కరిస్తా : టిజి భరత్

శ్రీరామనగర్లో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న టీజీ భరత్

ప్రజాశక్తి - కర్నూలు హాస్పిటల్

రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించాలని, శ్రీరామ్ నగర్ ప్రజలు ఎదుర్కొంటున్న సుద్ద వంక కాల్వ సమస్యను పరిష్కరిస్తానని టిడిపి కర్నూల్ ఇంఛార్జీ టిజి భరత్ ప్రజలను కోరారు. మంగళవారం నగరంలోని 23వ వార్డు శ్రీరామ్ నగర్లో ఆయన బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. వార్డులోని ఇంటింటికి వెళ్లి ప్రజలను కలిసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వమొస్తే అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతాయని చెప్పారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే రాష్ట్రంలో అభివద్ధి జరగడంతో పాటు ప్రజల ఆదాయ వనరులు కూడా పెరుగుతా యన్నారు. కర్నూల్లో తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే స్థానికంగా పరిశ్రమలు తీసుకొచ్చి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తానని వివరించారు. కార్యక్రమంలో నాయకులు గున్నామార్క్, అజయ్, భాస్కర్, ఉదయ్, జుబేర్, నాగరాజు, పరమేష్, పద్మి, వినయ్, మల్ కల్, భరత్, పురుషోత్తం, డేవిడ్, తదితరులు పాల్గొన్నారు.

టిడిపితోనే ముస్లిముల అభివృద్ధి

- కర్నూలు ఇన్‌చార్జి టిజి భరత్

ప్రజాశక్తి - కర్నూలు హాస్పిటల్

తెలుగుదేశం ప్రభుత్వం వస్తే ముస్లిములకు ఎంతో మేలు జరుగుతుందని ఆ పార్టీ కర్నూలు నియోజకవర్గ ఇంచార్జి టిజి భరత్ అన్నారు. మంగళవారం నగరంలోని మౌర్య ఇన్‌లోని పరిణయ హాల్‌లో ముస్లిం మైనారిటీ నగర కమిటీని ఆయన ప్రకటించారు. నగర అధ్యక్షుడిగా అబ్దుల్ హమీద్, ఉపాధ్యక్షులుగా జుబేర్ ఆలీఖాన్, అబ్దుల్ రజాక్, షేక్ ఇమ్రాన్ సలీం, మహమ్మద్ ముస్తఫా ఖాన్, ప్రధాన కార్యదర్శిగా మెహబూబ్ బాషాలతో కలిపి మొత్తం 20 మందితో కమిటీని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వీరికి నియామక పత్రాలు అందజేశారు. అనంతరం టిజి భరత్ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో టిడిపిని గెలిపించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. వీధుల్లోకెళ్లి మహిళలు, యువతలో చైతన్యం తీసుకురావాలన్నారు. అందరం కష్ట పడితేనే ఫలితం ఉంటుందన్నారు. టిడిపి వస్తే ఉద్యోగాలు వస్తాయని, అందరికీ పని దొరుకుతుం దన్నారు. కర్నూల్లో తాను ఎమ్మెల్యేగా గెలిస్తే గతంలో ఎన్నడూ లేని డెవలప్మెంట్ చేస్తానని తెలిపారు. అనంతరం నూతక కమిటీ సభ్యులు టిజి భరత్‌ను గజమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు నాగరాజు యాదవ్, ప్రధాన కార్యదర్శి జహంగీర్ బాషా, సీనియర్ నేతలు మన్సూర్ ఆలీఖాన్, అబ్బాస్, మెహబూబ్ ఖాన్, ఇబ్రహీం, తదితరులు పాల్గొన్నారు.

28 అంశాలను ఆమోదం

- శ్రీశైలం దేవస్థానం ట్రస్టు బోర్డు చైర్మన్

ప్రజాశక్తి - శ్రీశైలం

శ్రీశైలం దేవస్థానంలో మంగళవారం జరిగిన ధర్మకర్తల్లి మండలి సమావేశంలో 28 అంశాలకు ఆమోదం తెలిపినట్లుగా ట్రస్ట్ బోర్డు చైర్మన్ చక్రపాణి రెడ్డి తెలిపారు. సమావేశంలో 30 అంశాలను ప్రతిపాదించగా అందులో 29 ఆమోదించినట్లుగా వారు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. శిఖరేశ్వరం గోడను పెంచి మరమ్మతులు చేసేందుకు అంచనా ఖర్చు 39 లక్షలు రూపాయలు, శిఖరేశ్వరం ఆర్చి గోడ నిర్మించేందుకు పది లక్షలు, క్షేత్ర పరిధిలో పలుచోట్ల సిమెంట్ రోడ్లు వేసేందుకు 29 లక్షలు ఆమోదించినట్లు తెలిపారు. గణేష్ సదన్ కు ఎదురుగా వసతి సముదాయాన్ని ఏర్పాటు చేసేందుకు రూ. 52 కోట్లు, క్షేత్ర పరిధిలో ట్రాఫిక్ సమస్యను అధిగమించేందుకు టోల్గేట్, నంది సర్కిల్ మొదలైన చోట్ల ఫ్రీ కాస్ట్ సెంటర్ డివైడర్లను వేరొక ప్రదేశాలకు మార్చేందుకు అంచనా రూ. 38.5 లక్షలు, రాజుల సత్రం నుండి సిద్ధ రామప్ప కొలను వరకు బ్రిడ్జి నిర్మించేందుకు ఆమోదం, మల్లికార్జున సదన్ నుండి టోల్గేట్ వరకు, టోల్గేట్ వద్ద నుండి రామయ్య టర్నింగ్ వరకు ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మించేందుకు ఆమోదం, సిద్ధ రామప్ప కొలను మలుపు వద్ద రోడ్డు వెడల్పు చేసేందుకు రూ. 15.5 లక్షలు, రాబోవు మహాశివరాత్రి ఉగాది పర్వదినాలలో సివిల్, ఎలక్ట్రికల్ జనరల్ పనులను చేపట్టేందుకు 10.53 కోట్ల రూపాయలు, కళ్యాణ కట్టలో మరమ్మతులు చేయించేందుకు 13 లక్షల రూపాయలు క్షేత్ర ప్రచారానికి గాను స్థల పురాణం క్షేత్ర ప్రత్యేకతను బుక్కును ముద్రించేందుకు ఆమోదం తెలిపినట్లు తెలిపారు.

వలంటీర్లకు ఆన్‌లైన్ స్కోరింగ్ శిక్షణ

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్

ప్రతిభా అన్వేషణ కోసం 'ఆడుదాం ఆంధ్రా' టోర్నమెంట్ అనిమున్సిపల్ కమిషనర్ కిషోర్ పేర్కొనానరు. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈ నెల 15 నుండి సచివాలయం స్థాయిలో నిర్వహించబోయే "ఆడుదాం ఆంధ్రా -2023" క్రీడలలో ఆన్‌లైన్ స్కోరింగ్ ఏ విధంగా నమోదు చేయాలి అనే అంశంలో నందికొట్కూరు నియోజకవర్గ పరిధిలోని 06 మండలాల సచివాలయాల నుండి వార్డు నుండి ఇద్దరు వాలం టీర్‌లకు నందికొట్కూరు పట్టణంలోని సాపూరు ఫంక్షన్ హాల్ నందు మంగళ వారం మున్సిపల్ కమీషనర్ కిషోర్, మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి శోభా రాణి ఆధ్వర్యంలో శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 6 మండ లాల వ్యాయామ ఉపాధ్యాయులు, నంద్యాల డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ తరుపున హాకీ కోచ్ సుదర్శన్ మాస్టర్ ట్రైనీగా హాజరై ఆన్‌లైన్ స్కోరింగ్ శిక్షణా కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ కిషోర్ మాట్లాడుతూ క్రీడలను అధికారులు, వాలంటీర్లు, వ్యాయమ ఉపాధ్యాయులు పరస్పర సమన్వయంతో విజయవంతం చేయాలని కోరారు. అనంతరము మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి శోభా రాణి మాట్లాడుతూ కాంపిటీటివ్ గేమ్స్ అయిన క్రికెట్, వాలీ బాల్, కబడ్డీ, ఖో-ఖో, షటిల్ బ్యాడ్మింటన్‌లు సచివాలయ స్థాయిలో వార్డు వాలంటీర్లే నిర్వ హించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నంద్యాల, కర్నూలు జిల్లాల శాప్ కో- ఆర్డినే టర్‌లు స్వామిదాసు రవి కుమార్, శ్రీనాథ్ పెరుమాళ్ళ, నియోజక వర్గ ఇంఛార్జి డోరతి, నందికొట్కూరు మండల ఇంఛార్జి వీరన్న, మిడ్తురు మండల ఇంఛార్జి వెంకటేశ్వర్లు, పగిడ్యాల మండల ఇంఛార్జి కృష్ణ, జూపాడు బంగ్లా మండల ఇంఛార్జి స్వరూప, పాములపాడు మండల ఇంఛార్జి రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహంపై మూత్ర విసర్జన చేసిన దుండగుడిని అరెస్ట్ చేయాలి

- దళిత సంఘాలు డిమాండ్

ప్రజాశక్తి- ఆత్మకూరు : ప్రపంచ మేధావి, దళిత జాతి ముద్దుబిడ్డ, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహంపై, మూత్రవిసర్జన చేసిన దుండగున్నీ వెంటనే అరెస్టు చేయాలని, దళిత సంఘాలు మాల మహానాడు, మాదిగ దండోరా ఆధ్వర్యంలో మంగళవారం నాడు పాత బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం నుండి గౌడ్ సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి నిరసన తెలియజేశారు. ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు చిలుక రాబిన్ సన్ రాజు, మాల మహానాడు అధ్యక్షులు మురహరి మల్లయ్య శీలం శేషు, బాష పోగుల దరగయ్య మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలను ధ్వంసం చేయడము, చేతులు తీసివేయడం కాకుండా నేరుగా అంబేద్కర్ విగ్రహంపైకి ఎక్కి మూత్రవిసర్జన చేయడం దుర్మార్గపు చర్యని, ఈ సంఘటనను దళిత సంఘాల ఆధ్వర్యంలో పూర్తిగా ఖండిస్తున్నామన్నారు. అంబేద్కర్ విగ్రహాలకు భద్రత కల్పించాలని, దళితులు ఆత్మ గౌరవం కాపాడాలని ,భవిష్యత్తులో ఇలాంటి చర్యలు జరగకుండా ప్రభుత్వం కఠినంగా చర్యలు తీసుకోవాలని, దుండగున్ని వెంటనే అరెస్టు చేయాలన్నారు. లేని పక్షంలో దళిత సంఘాల ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఉద్యమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు చిలుక రాబిన్సన్ రాజు, మాల మహానాడు తాలూకా నాయకులు మురహరి మల్లయ్య, శీలం శేషు, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు బాష పోగుల దరగయ్యా, పాములపాడు అంకన్న, సంపత్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ డాక్ సేవకులను రెగ్యులర్ చేయాలి

ప్రజాశక్తి - కర్నూలు కార్పొరేషన్.

గ్రామీణ డాక్ సేవకులను రెగ్యులర్ చేయాలని ఎఐజిడిఎస్ యూనియన్ జిల్లా కార్యదర్శి వి.లక్ష్మి కాంత్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఏఐజీడీఎస్ యూనియన్ కేంద్ర సంఘం పిలుపుమేరకు దేశవ్యాప్త నిరవధిక సమ్మెలో భాగంగా కర్నూల్ హెడ్ పోస్ట్ ఆఫీస్ ఆవరణలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి డివిజన్ అధ్యక్షులు ఏ.లక్ష్మీకాంతరెడ్డి అధ్యక్షత వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా వి.లక్ష్మీకాంత్ మాట్లాడారు. దేశానికి స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు అయినప్పటికీ తపాలా శాఖలో పని చేస్తున్న గ్రామీణ తపాలా ఉద్యోగులకు ఇంకా స్వాతంత్రం రాలేదని అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ ఎంతో ఆర్భాటంగా పార్లమెంట్లో బ్రిటీష్ కాలం నాటి చట్టం దేశ అభివృద్ధికి నిరోధకాలని తెలుపుతూ వాటిని తొలగిస్తున్నారు కానీ తపాలా శాఖకు జీవమైన జిడిఎస్ వ్యవస్థ దౌర్భాగ్యస్థితి మోడీ కళ్ళకు కనబడటం లేదా అని ప్రశ్నించారు. కమలేష్ కమిటీ జీడీఎస్‌ల బాగోగుల కోసం వేసిందని, ఆ కమిటీ రిపోర్ట్ మూడు సంవత్సరాల కాలం పాటు దాచిపెట్టి దానిని బహిర్గతం చేయడం కోసం ఏఐజిడిఎస్ యూనియన్ చేసిన కృషి వెలకట్టలేనిదన్నారు. జిడిఎస్‌లను రెగ్యులర్ చేయాలని, పని గంటలు భారం తీసివేసి అందరికీ ఎనిమిది గంటల పని కల్పించాలన్నారు. 12, 24, 36 సంవత్సరాల సర్వీస్ గల వారందరికీ ఇంక్రిమెంట్లు ఇవ్వాలని కోరారు. గ్రూప్ ఇన్సూరెన్స్ 1.5 లక్షల నుండి 5 లక్షలకు పెంచాలన్నారు. ఆచరణ సాధ్యం కానీ టార్గెట్ల పేరుతో ఉద్యోగులను మానసికంగా వేధించడం ఆపాలన్నారు. ఇకనైనా కేంద్ర ప్రభుత్వం వాటిని వెంటనే అమలు చేయకపోతే భవిష్యత్తులో తమ నిరసన ఉధృతం చేసి తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి వచ్చిన జిడిఎస్ ఉద్యోగులు ప్రవీణ్ కుమార్, కృష్ణ, షాషావలి, జగన్, శ్రీనివాసులు, రత్నమయ్య, ఎన్‌యుజిడిఎస్ మహేశ్వర్ రెడ్డిలు తమ సంపూర్ణ మద్దతు తెలియజేస్తామని సంఘీభావం తెలిపారు.

సమ్మె చేస్తున్న తపాలా ఉద్యోగులు

ఎనర్జీ అసిస్టెంట్ల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి - చాగలమర్రి

గ్రామ, వార్డు సచివాలయాలలో పనిచేస్తున్న ఎనర్జీ అసిస్టెంట్ల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని ఎనర్జీ అసిస్టెంట్ల సంఘం నాయకులు సాంబయ్య, దస్తగిరిలు డిమాండ్ చేశారు. గ్రామ, వార్డు సచివాలయ ఎనర్జీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మంగళవారం వారం చాగలమర్రి పట్టణంలోని ఎంపీడీవో కార్యాల యం, విద్యుత్ కేంద్రం దగ్గర గ్రామ సచివాల ఎనర్జీ అసిస్టెంట్లు నిరసన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ, వార్డు సచివాలయాల కింద ఎనర్జి అసిస్టెంట్లుగా మేము పనిచేస్తున్నామని, అయితే మిగతా శాఖల సచివాలయ సిబ్బంది మాదిరిగా కాకుండా మేము 24 గంటలు పని చేస్తున్నామని తెలిపారు. పని ఒత్తిడి వల్ల ఎనర్జీ అసిస్టెంట్లు చాలామంది ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పో యారని వివరించారు. ప్రభుత్వం నుండి ఎటువంటి బెనిఫిట్స్ రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి గ్రామ, వార్డు సచివాల ఎనర్జీ అసిస్టెంట్లు సమస్యలు పరిష్కరించాలని కోరారు. అనంతరం ఎంపీడీవో మహ బూబ్‌దౌలా, విద్యుత్ ఏఈ షాజహాన్‌లకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమ ంలో సచివాలయ ఎనర్జీ అసిస్టెంట్‌లు గౌడ్,హుసేన్ బాష, వెంకటేష్, కృష్ణా నాయక్, సురేష్, సతీష్‌కుమార్, వెంకటేష్ నాయక్, తిరుమలయ్య పాల్గొన్నారు.

ప్రజాశక్తి
బుధవారం 13 డిసెంబర్ 2023 5 నంద్యాల

వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్, ప్రక్కన జిల్లా ఎస్పీ జాయింట్ కలెక్టర్ ఏఎస్పీ తదితరులు

సమ్మెలోకి అంగన్‌వాడీలు

- జిల్లా వ్యాప్తంగా సిఐటియు, ఎఐటియుసి, ఐఎఫ్‌టియు ఆధ్వర్యంలో నిరసన దీక్షలు
- సమ్మెతో మూతబడ్డ అంగన్వాడీ కేంద్రాలు
- సమస్యలను పరిష్కరించాలి : కార్మిక సంఘాల డిమాండ్

నంద్యాల కలెక్టరేట్ : నిరసన దీక్షలో మాట్లాడుతున్న నాయకులు

ఆత్మకూరులో నిరసన తెలుపుతున్న అంగన్వాడీలు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

అంగన్వాడీల సమస్యల పట్ల రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును నిరసిస్తూ సిఐటియు, ఎఐటియుసి, ఐఎఫ్‌టియు ఆధ్వర్యంలో నంద్యాల జిల్లాలో మంగళవారం అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు చేపట్టిన నిరవధిక సమ్మెలోకి వెళ్లారు. ఉదయం 8 గంటల నుండి అంగన్వాడీలు అంగన్వాడీ కేంద్రాలకు తాళాలు వేసి సమ్మెలో పాల్గొన్నారు. జిల్లాలోని నంద్యాల కేద్రంతోపాటు అన్ని మండల కేంద్రాల్లో అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు ర్యాలీలు చేపట్టి తహశీల్దార్ కార్యాలయాల ఎదుట నిరసన దీక్షలు చేపట్టారు. నంద్యాల పట్టణంలోని బిఎస్ఎన్ఎల్ కార్యాలయం ముందు జరిగిన నిరసన దీక్షను సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు తోటమద్దులు ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ. నాగరాజు, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మణ్, కే. మహమ్మద్ గౌస్, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎం.నిర్మల, అర్బన్ ప్రాజెక్టు కార్యదర్శి సునీత, ప్రాజెక్టు నాయకురాలు నాగరాణి తదితరులు మాట్లాడారు. గర్భవతులు, బాలింతలు, 6 సంవత్సరాల లోపు పిల్లలకు అంగన్వాడీ వర్కర్లు, మినీ వర్కర్లు, హెల్పర్లు అనేక సేవలందిస్తున్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కనీస వేతనాలు చెల్లించడంలేదని తెలిపారు. నిరంతరం నిత్యవసర సరుకుల ధరలు, డీజిల్, పెట్రోల్, గ్యాస్, ఆర్టీసీ, రైల్వే ధరలు పెరుగుతున్నా వీరి వేతనాలు మాత్రం పెరగడం లేదని చెప్పారు. ప్రస్తుతం ఇస్తున్న గౌరవ వేతనాలతో జీవనం కష్టంగా మారిందన్నారు. అంగన్వాడీ సెంటర్ల నిర్వహణ బిల్లులు సకాలంలో చెల్లించకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. తెలంగాణా కంటే వెయ్యి రూపాయలు క్కువ వేతనం ఇస్తానని చెప్పిన ముఖ్యమంత్రి హామీ ఇంతవరకు నెరవేర్చలేదన్నారు. 2022లోనే సుప్రీంకోర్టు అంగన్వాడీలకి గ్రాట్యూటీ అమలు చెయ్యాలని తీర్పునిచ్చినా అమలు చెయ్యటంలేదన్నారు. సంక్షేమ పథకాలు కూడా అంగన్వాడీలకి అమలు చెయ్యటం లేదని తెలిపారు. అంగన్వాడీ సెంటర్ల నిర్వహణకు వివిధ రకాల యాప్లు తెచ్చారని, ఫోన్లు పని చెయ్యకపోవడం, ట్రైనింగ్ ఇవ్వక పోవడం, ఏజెన్సీ, మారు మూల ప్రాంతాల్లో నెట్‌సిగ్నల్ లేకపోవడంతో అంగన్వాడీలు పని చేయలేక మానసిక వత్తిళ్లకు గురవుతున్నారని చెప్పారు. ఈ పరిస్థితుల్లో అంగన్వాడీలు దశలవారీగా అనేక ఆందోళనలు చేసిన ఫలితంగా అధికారులతో చర్చలు జరిగినా సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. ప్రభుత్వం మరోసారి చర్చలకు పిలిచి సమస్యల పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో నిరవధిక సమ్మె కొనసాగుతూనే ఉంటుందని చెప్పారు. కార్యక్రమంలో అన్ని ప్రాజెక్టుల అంగన్వాడి కార్యకర్తలు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు. **రుద్రవరం :** రుద్రవరంలోని శివాలయం నుంచి తహశీల్దార్ కార్యాలయం వరకు అంగన్‌వాడీలు ర్యాలీ నిర్వహించారు. అనంతరం రెవెన్యూ కార్యాలయం ముందు దీక్షలకు కూర్చున్నారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి టి.రామచంద్రుడు, అంగనవాడీ యూనియన్ నాయకురాళ్లు బేబీ, పద్మ, మనోజ, తిరుపాలమ్మ మాట్లాడారు. రామ లచ్చమ్మ, సువర్ణ, సునీత తదితరులు పాల్గొన్నారు. **ఆత్మకూర్ :** ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్ట్ కార్యదర్శి మంజుల, నాయకురాలు లక్ష్మీదేవి, ప్రమీలమ్మ, సిఐటియు పట్టణ అధ్యక్షులు రజాక్, కార్యదర్శి రామ్ నాయక్, ఉపాధ్యక్షులు రణధీర్ పట్టణంలోని తహసిల్దార్ కార్యా యం ఎదుట అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని నిరవధిక సమ్మె చేపట్టారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయం మీదుగా బస్టాండ్, గౌడ్ సెంటర్, పాత బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. సిఐటియు నాయకులు నరసింహ నాయక్, గణపతి, సత్యనారాయణ, ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకురాలు వెంకటలక్ష్మి, లక్ష్మీదేవి, చెన్నమ్మ, ఆదిలక్ష్మి, ప్రశాంతి, కవితా బాయి, నాగమ్మ, రాణి, వసంతకుమారి, తదితరులు పాల్గొన్నారు. **పాములపాడు :** సిఐటియు నంద్యాల జిల్లా అధ్యక్షులు వి యేసు రత్నం పాములపాడు మండల కేంద్రంలో అంగన్వాడి సమ్మెను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సామన్న, రైతు సంఘం మండల కార్యదర్శి వెంకటేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు బాలయ్య, అంగన్వాడి యూనియన్ నాయకురాలు శివలక్ష్మి, రమణమ్మ బాయ్‌లు పాల్గొన్నారు. **టిడిపి మద్దతు:** పాములపాడులో అంగన్వాడీల సమ్మెకు టిడిపి నాయకులు తిమ్మారెడ్డి, గోవిందు, మధుకృష్ణ, లింగాల సర్పంచ్ బాల మల్లేశ్వర్ రెడ్డి, నాయకులు బషీర్ అహ్మద్ సత్యనారాయణ రెడ్డి ఈశ్వర్ రెడ్డి రంగస్వామి ఏసేపు లు అంగన్వాడి సమ్మెకు పూర్తి మద్దతు తెలిపారు. **మిగతా 6వ పేజీలో..**

నోడల్ అధికారులు బాధ్యతతో విధులు నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సామూన్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

వచ్చే సార్వత్రిక ఎన్నికలను ప్రశాంతంగా నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు జిల్లాలో ఏర్పాటు చేసిన నోడల్ అధికారుల బృందాలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సామూన్ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో ఎన్నికల నిర్వహణపై నోడల్ అధికారులు, సెక్టోరల్ అధికారులు, పోలీసు సెక్టోరల్ అధికారులు, అన్ని మండలాల తాసిల్దారులు, సంబంధిత అధికారులతో జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డితో కలిసి కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ టీ.రాహుల్ కుమార్ రెడ్డి, అడిషనల్ ఎస్పీ వెంకటరాముడు, డిఆర్ఓ పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ కన్నా ముందు చేపట్టాల్సిన పనులు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పోలింగ్ రోజు చేయాల్సిన పనులు తీసుకోవాల్సిన బాధ్యతలపై జిల్లాలో 17 రకాల కమిటీ బృందాలను ఏర్పాటు చేశామని, వారికి అప్పగించిన విధులు బాధ్యతాయుతంగా నిర్వహించాలని ఆదేశించారు. మ్యాన్ పవర్ కమిటీ, ట్రైనింగ్ మేనేజ్మెంట్, మెటీరియల్ మేనేజ్మెంట్, ట్రాన్స్పోర్ట్ మేనేజ్మెంట్, లా అండ్ ఆర్డర్, ఈవీఎం, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, ఎక్స్పెండిచర్ మానిటరింగ్, బ్యాలెట్, పోస్టల్ బ్యాలెట్, మీడియా మేనేజ్మెంట్, కమ్యూనికేషన్ మేనేజ్మెంట్, ఎలక్ట్రోల్ రోల్స్, కంప్లైంట్ రెడ్రస్సల్ కమిటీలు ఏర్పాటు చేశామన్నారు. సంబంధిత కమిటీలు భారత ఎన్నికల సంఘం నిబంధనల మేరకు పనులు బాధ్యతాయుతంగా నిర్వహించా లన్నారు. ఎలాంటి సందేహాలకు తావివ్వకుండా ఎన్నికల సంఘం సూచించిన హ్యాండ్ బుక్కులను క్షుణ్ణంగా చదివి ఆ మేరకు ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ పోలీసు అధికారులు తమ విధుల పట్ల అప్రమత్తంగా ఉండి పోలింగ్ కేంద్రాలలో గ్రౌండ్ లెవెల్ నుండి అన్ని విషయాలను క్షుణ్ణంగా గమనించి ఆయా గ్రామాల్లో శాంతిభద్రతల విషయమై పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలన్నారు. అదేవిధంగా మీరు విధులు నిర్వహిస్తున్న ప్రదేశాల్లో ఎలాంటి అరాచక సంఘటనలు, కక్షలతో కొట్లాటలు, దౌర్జన్యాలు జరిగే అవకాశాలు ఉన్నట్లయితే వెంటనే పై అధికారులకు సమాచారం ఇసే స్పందిస్తామన్నారు. గ్రౌండ్ లెవెల్ నుండి వర్క్ పూర్తిస్థాయిలో చేయకపోతే ఇబ్బంది పడాల్సి వస్తుందని హెచ్చరించారు.

అభివృద్ధి పనులను మంత్రి బుగ్గన ప్రారంభం


మంత్రి బుగ్గనను సన్మా నిస్తున్న ముస్లిం సోదరులు

ప్రజాశక్తి - ప్యాపిలి

ప్యాపిలి పట్టణంలో ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ అధ్యక్షతన ప్రారంభోత్సవాల పరంపర కొనసాగింది. రూ.16 కోట్లతో ప్యాపిలి పట్టణంలోని 2 లైన్ల దారిని 4 లైన్లుగా రహదారిగా విస్తరించి మంగళవారం మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ ప్రారంభించారు. అనంతరం అధిక సంఖ్యలో కార్యక్రమానికి విచ్చేసిన ప్రజలతో పాటు మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ 5 కి.మీ. పాదయాత్ర చేశారు. మహిళలతో మాట్లాడుతూ స్థానికంగా జరుగుతున్న మౌలిక సదుపాయాల అభివృద్ధి సహా ఇంకా ఏవైనా సమస్యలున్నాయా అంటూ వారితో ముచ్చటించారు. ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ రూపు రేఖలు మార్చారని, అద్భుతంగా తీర్చిదిద్దారంటూ ప్యాపిలి మహిళలు మంత్రి బుగ్గన కృషిపై ప్రశంసలజల్లు కురిపించారు. పాదయాత్రలో భాగంగా సాయిబాబా గుడిని సందర్శించారు. ఆలయంలోని స్వామిని దర్శించుకుని ఆలయ ప్రాంగణాన్ని పరిశీలించారు. పలకరించిన ప్రతి ఒక్కరికీ అభివాదం చేస్తూ కొత్త రహదారిపై ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ పాదయాత్ర పూర్తి చేశారు. అనంతరం దాబాలో భోజనాల అనంతరం ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ప్యాపిలి ప్రజలకు ముఖ్యమైన బస్ స్టేషన్‌లో వసతులను మంత్రి బుగ్గన ప్రారంభించారు. రూ.67 లక్షలతో బస్ స్టేషన్‌లో మరుగుదొడ్లు సహా పలు కీలక మౌలిక సదుపాయాలను పునరుద్ధరించినట్లు ఆయన పేర్కొన్నారు. అంతకు ముందు రూ.30 లక్షలు ఖర్చు పెట్టి ఆధునికీకరించిన షాదిఖానా భవనాన్ని మంత్రి ప్రారంభించి, పైలాన్‌ను ఆవిష్కరించారు. ఆ తర్వాత ముబారక్ టైల్స్, గ్రానైట్స్ దుకాణాన్ని ఆర్థిక మంత్రి ప్రారంభించారు. పలు పనులు చేపట్టి ప్రారంభోత్సవం చేస్తున్న మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌కు యువత బైక్ ర్యాలీ చేస్తూ కృతజతలు తెలిపారు. ప్యాపిలి పర్యటన ముగించుకున్న అనంతరం డోన్‌కు వెళ్లే దారిలో మంత్రి వెంగలాంపల్లి చెరువు పర్యాటక అభివృద్ధి పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లా పరిషత్ ఛైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, రాష్ట్ర మీట్ కార్పొరేషన్ ఛైర్మన్ శ్రీరాములు, **మిగతా 6వ పేజీలో..**

సమస్యల పరిష్కారానికి
రేపటి నుండి ఆశాలు ధర్నా

వైద్యాధికారికి వినతిపత్రం అందిస్తున్న ఆశా వర్కర్లు

వైద్యాధికారి కి వినతిపత్రం అందిస్తున్న ఆశాలు

ప్రజాశక్తి - విలేకరులు

ఆత్మకూర్ : ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారినికి ఈనెల 14, 15వ తేదీల్లో 36 గంటల పాటు ధర్నా నిర్వహిస్తున్నట్లు సిఐటియు పట్టణ కార్యదర్శి రామ్ నాయక్, ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ నాయకురాలు సుజాత, పద్మావతిలు తెలిపారు. ఈమేరకు వారు మంగళవారం మండల పరిధిలోని బైర్లూటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆశాలకు ప్రభుత్వం చెల్లించే రూ.10 వేల వేతనంలో నెలకు రూ.3వేలు విధి నిర్వహణ సమయంలో ఖర్చు చేయాల్సి వస్తుందన్నారు. టీఏ, డిఏ లేదని, ఆశాలకు పని భారం ఎక్కువైందని, సమయం, సెలవులు లేవు ఆశా కార్యకర్తలు అనారోగ్యాలకు గురవుతున్నారన్నారు. చనిపోయిన ఆశాలకు ఎక్స్ గ్రేషియా, పెన్షన్ సౌకర్యం కల్పించాలన్నారు. మెటర్నరీ లీవులు ప్రభుత్వం ఆశాలకు వర్తింప చేయడం లేదన్నారు. ప్రభుత్వం నాసిరకం సెల్ ఫోన్లు సరఫరా చేయడం ద్వారా పనిచేసిన లెక్కింపులోకి రావడం లేదని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించడం లేదన్నారు. ప్రతినెల గౌరవ వేతనం మొత్తం ఒకటేసారి ఇవ్వాలన్నారు. ప్రమాద బీమా సౌకర్యం, ఉద్యోగ భద్రత కల్పించాలి, రాజకీయ వేధింపులు ఆపాలన్నారు. ఈనెల 14, 15న నంద్యాల కలెక్టర్ కార్యాలయం దగ్గర చేపట్టే 36 గంటల ధర్నాలో ఆశా కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఆశా కార్యకర్తలు భూషణమ్మ, ఖాదర్ బి, లక్ష్మీదేవి, సరళమ్మ, తదితరులు పాల్గొన్నారు. **బేతంచర్ల :** నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరుగు 36గంటల వంటా - వార్పు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిఐటియు మండల కార్యదర్శి ఎస్.రహంతుల్లా, ఆశావర్కర్స్ యూనియన్ మండల నాయకురాలు వి.ఆంజనమ్మ, జి.నాగేంద్రమ్మ, వై.పుష్పావతిలు కోరారు. ఆర్.ఎస్.రంగాపురం గ్రామంలోని పిహె చ్‌సిలో **మిగతా 6వ పేజీలో..**

చర్చికి విరాళం అందజేస్తున్న ఎమ్మెల్యే శిల్పా

సిఎం రిలీఫ్ ఫండ్‌లో నియోజకవర్గం టాప్ : ఎమ్మెల్యే శిల్పా

ప్రజాశక్తి - వెలుగోడు

సీఎం రిలీఫ్ ఫండ్ సాధించడంలో ఆత్మకూరు నియోజకవర్గం ముందంజలో ఉందని ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన ఎంపీడీవో కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ బాధితులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో తెలుగంగ జలాశయంలో శీలం అంకన్న, శీలం జయలక్ష్మి అనే భార్యా-భర్తలిద్దరూ ప్రమాదవశాత్తు పుట్టి మునిగి చనిపో యారని అన్నారు. వీరి ఇద్దరు చిన్నారుల పోషణ కొరకు శ్రీనివాసులు అనే కుటుంబ పెద్దకు రూ.2 లక్షల చెక్కు అందజేశారు. అదేవిధంగా 2021వ సంవత్సరంలో అబ్దుల్లాపురం గ్రామ నివాసి అయినా కురువ శ్రీనివాసులు తన పొలంలో విద్యుత్ ఘాతంతో మృతి చెందగా అతని భార్యకు రూ. 5 లక్షల చెక్కును అందజేశారు. అనంతరం రేగడగూడూరు గ్రామంలో సిఎస్ఐ చర్చి నిర్మాణానికి రూ. 50 వేలు ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి తన సొంత నిధులను అందజేశారు. ఈ కార్యక్రమంలో దేశం తిరుపం రెడ్డి, అంబాల ప్రభాకర్ రెడ్డి, ఎంపీపీ లాలం రమేష్, జిల్లా కో ఆప్షన్ మెంబర్ సులేమాన్, రామ్మోహన్ రెడ్డి కాంట్రాక్టర్, మదీనా షంషీర్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను తర్వగా పూర్తి చేయాలి

- మున్సిపల్ కమిషనర్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

అభివృద్ధి పనులను తరితగతిన పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ సి. రవి చంద్ర రెడ్డి ఆదేశించారు. మంగళవారం మధ్యాహ్నం మునిసిపల్ కమిషనర్ సి. రవి చంద్ర రెడ్డి , మునిసిపల్ ఇంజనీర్ రమణ మూర్తి, మునిసిపల్ డి ఈ మధు కుమార్‌లతో కలిసి సరస్వతి నగర్ నందు కొత్తగా నిర్మిస్తున్న డ్రైన్ పనులను, నడిగడ్డ నందు రోడ్డు పనులను పరిశీలించారు. అంతకుముందు మునిసిపల్ హెల్త్ ఆఫీసర్ శానిటరీ సూపర్ వైజర్ శానిటరీ సెక్రటరీలు నంద్యాల పట్టణంలో 32 వార్డ్ నందు శానిటేషన్ పనులను పరిశీలించారు.

అక్రమ కేసులు, అరెస్టులతో అడ్డుకోలేరు

- షాదీఖానా నిర్మాణం పై పోరాటం ఆగదు
- మాజీ ఎమ్మెల్యే బిసి జనార్దన్ రెడ్డి

ప్రజాశక్తి - బనగానపల్లె

అక్రమ కేసులు, అరెస్టులతో షాదీఖానా నిర్మాణాన్ని అడ్డుకోలేరని, నిర్మాణంపై పోరాటం ఆగదని మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని పొట్టి శ్రీరాములు కూడలిలో షాదీఖానాను సొంత ఖర్చులతో నిర్మిస్తున్న మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డిపై అక్రమ కేసును బనాయించడంతో నిరసనగా టిడిపి ముస్లిం మైనార్టీ నాయకులు మాజీ ఎమ్మెల్యేతో కలిసి పొట్టి శ్రీరాములు కూడలిలో ధర్నా నిర్వహించారు. సిఐ తిమ్మారెడ్డి ధర్నాను విరమించాలని వారిని కోరారు. మాజీ ఎమ్మెల్యేను పోలీస్ స్టేషన్‌కు తరలించేందుకు సిఐ ప్రయత్నించడంతో టిడిపి కార్యకర్తలు, నాయకులు అడ్డుకున్నారు. పోలీసులు టిడిపి నాయకుల ర్యాలీకి సహకరిస్తే తాను ధర్నా విరమిస్తానని మాజీ ఎమ్మెల్యే పేర్కొనడంతో అందుకు అంగీకరించారు. దీంతో టిడిపి నాయకులు పొట్టి శ్రీరాములు కూడలి నుండి కూరగాయల మార్కెట్, గ్రామ పంచాయతీ కార్యాలయం, ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి నివాసం మీదుగా పెట్రోల్ బంకు కూడలి మీదుగా ర్యాలీ పోలీసు స్టేషన్ వరకు చేపట్టారు. పోలీస్ స్టేషన్ ముందు టిడిపి నాయకులు ధర్నా నిర్వహించారు. పోలీస్ స్టేషన్ సమీపంలో మాజీ ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ సొంత నిధులు వెచ్చించి ముస్లిం మైనార్టీ సోదరుల కోసం షాదీఖానా నిర్మిస్తుంటే పనులను అడ్డుకొని తనపైన పోలీసులు అక్రమ కేసు పెట్టడం ఏమిటని ప్రశ్నించారు. వైసీపీ ప్రభుత్వంలో ప్రజలకు సంబంధించిన నిర్మాణాలను కూలగొడితే కేసులు పెట్టరనీ. ప్రజల కోసం నిర్మాణాలు చేపడుతుంటే అధికార మదంతో అడ్డుకొని అక్రమ కేసులు బనాయిస్తున్నారని విమర్శించారు. పట్టణ నడిబొడ్డులో పాత బస్టాండు సమీపంలో టిడిపి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ముస్లిం మైనార్టీల కోసం షాదిఖానాను మంజూరు చేసి 75 శాతం పనులు పూర్తి చేస్తే వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అసమర్ధ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి 25 శాతం పనులను చేయలేకపోతున్నారని విమర్శించారు. గత నాలుగున్నర సంవత్సరాలనుండి చోద్యం చూసిన ఎమ్మెల్యే తాను సొంత నిధులతో షాదీఖానా భవనం నిర్మిస్తుంటే జీర్ణించుకోలేక మరోచోట నూతనంగా షాదీఖానా భవనం నిర్మిస్తానని చెప్పడం సిగ్గుచేటన్నారు. ఎన్ని ప్రతికూల పరిస్థితులు ఎదురైనా ముస్లిం సోదరులకు షాదీఖాన భవనం నిర్మించి తీరుతానని మాజీ ఎమ్మెల్యే స్పష్టం చేశారు. కార్యక్రమంలో పట్టణ ఉపసర్పంచ్ బురానుద్దీన్, టిడిపి పట్టణ అధ్యక్షులు ఖాసింబాబు, మైనార్టీ సెల్ నియోజకవర్గం అధ్యక్షులు రాయలసీమ సలాం, నాయకులు అన్వర్ సాహెబ్, టిప్ టాప్ కలాం, అల్తాఫ్ హుస్సేన్, షేక్షావలి, ఖాదర్ బాషా, హమ్మద్ హుస్సేన్, గౌండ బాబు, హర్షద్, కార్యకర్తలు, ముస్లిం మైనార్టీలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములు కూడలిలో ధర్నా నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి

వాటర్ ట్యాంక్ ప్రారంభం

ప్రజాశక్తి - బనగానపల్లె

మండలంలోని పలుకురు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వైసిపి రాష్ట్ర కార్యదర్శి గుండంశేషి రెడ్డి, వైసిపి యువజన విభాగం జిల్లా అధ్యక్షులు గుండం నాగేశ్వర రెడ్డిలు వాటర్ ట్యాంక్‌ను మంగళవారం ప్రారంభించారు. వెంకటరాముడు వాటర్ ట్యాంకును నిర్మించారు. వాటర్ ట్యాంక్‌కు సంబంధించిన పైప్‌లైన్ 10వ తరగతి పూర్వపు విద్యార్థి యూనియన్ బ్యాంక్ క్యాషియర్ మధు వారి స్నేహితులు సహకారంతో వేయించిన పనులను వైసీపీ రాష్ట్ర కార్యదర్శి గుండంశేషి రెడ్డి, వైసీపీ యువజన విభాగ జిల్లా అధ్యక్షులు గుండం నాగేశ్వర రెడ్డిలు ప్రారంభి ంచారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలో మధ్యాహ్న భోజనం నీటి వసతి కొరకు వాటర్ ట్యాంకు, పైప్ లైన్ నిర్మాణం కొరకు సహకరించిన కావేటి వెంకటరాముడు , 10వ తరగతి పూర్వ విద్యార్థి బ్యాంక్ క్యాషియర్ మధు లను వారు అభినందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు గౌరీ శంకర్, ఉపాధ్యాయులు, బ్యాంకు మధు, ఉపసర్పంచ్ శివకృష్ణ, జగదీశ్ రెడ్డి ,పుల్లారెడ్డి, వెంకటరాముడు, రాంబాబు ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వాటర్ ట్యాంక్‌ను ప్రారంభిస్తున్న గుండం శశి రెడ్డి, గుండం నాగేశ్వరరెడ్డిలు

సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి

వ్యవసాయ మార్కెట్ యార్డ్ మరింత అభివృద్ధి

: ఎమ్మెల్యే శిల్పా

ప్రజాశక్తి - ఆత్మకూర్

ఆత్మకూర్ వ్యవసాయ మార్కెట్ యార్డు మరింత అభివృద్ధి చేసే దిశగా పాలక మండలి పనిచేయాలని శ్రీశైలం నియోజకవర్గం శాసనసభ్యులు శిల్పా చక్రపాణి రెడ్డి అన్నారు. మంగళవారం నాడు మార్కెట్ యార్డ్ చైర్మన్ బాలస్వామి అధ్యక్షతన పాలకమండలి సమావేశం జరిగింది. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి పాల్గొన్నారు. సమావేశంలో ఈ ఈ సంవత్సరం జూన్ నుండి నవంబర్ వరకు మార్కెట్ యార్డ్‌కు వచ్చిన ఆదాయం, ఖర్చులు తదితర అంశాలపై పాలకమండ సభ్యులు చర్చించారు. దాదాపు 25 అంశాలకు చెందిన అజెండాలపై చర్చించి వాటిని ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ సమావేశంలో మార్కెట్ యార్డ్ ఉప చైర్మన్ రషీద్ అబ్దుల్, మార్కెట్ కార్యదర్శి శ్రీనివాసులు, వ్యవసాయ శాఖ ఏడిఏ ఆంజనేయులు, మార్కెట్ యార్డ్ సభ్యులు బలరాం రెడ్డి, చంద్రమౌళీశ్వర రెడ్డి, పద్మావతమ్మ, శిరోమనమ్మ, బి ఆదిలక్ష్మి ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమం జగనన్నతోనే సాధ్యం

- ఎమ్మెల్యే గంగుల

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

రాష్ట్ర అభివద్ధి, సంక్షేమం ముఖ్యమంత్రి జగనన్నతోనే సాధ్యమవుతుందని ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి అన్నారు. సిరివెళ్ళ మండలం వెంకటాపురం, యర్రగుంట్ల గ్రామాల్లో మంగళవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి ప్రజలకు అందిన సంక్షే మాన్ని, నియోజకవర్గ వ్యాప్తంగా జరిగిన అభివృద్ధిని వివరించారు. మళ్ళీ మన వైసిపినే గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెంకటాపురం సర్పంచ్ కందుల మల్లీశ్వరి ప్రసాద్ రెడ్డి, వైకాపా జిల్లా ఉపాధ్యక్షులు అబ్దుల్ సలాం, ఎంపిపి వసీం, ఎర్రగుంట్ల సర్పంచ్ సుభహాన్ అలీ, కార్యదర్శి పసుల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ వైద్యశాలలో పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

శరవేగంగా అభివృద్ధి పనులు

- ఎమ్మెల్యే కాటసాని

ప్రజాశక్తి - బనగానపల్లె

పట్టణంలో కోట్లాది రూపాయలతో పలు అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నట్లు ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలలో 22 కోట్ల రూపాయలతో నూతనంగా నిర్మిస్తున్న ఆసుపత్రి భవనం, బస్ స్టాప్ నిర్మాణం, వాటర్ ప్లాంట్ నిర్మాణం, వైయస్సార్ విగ్రహ ఏర్పాటు పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ పట్టణంలో కోట్లాది రూపాయలతో పలు అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని, పట్టణం పెట్రోల్ బంకు కూడలిలో నంద్యాలకు వెళ్లే మార్గంలో బస్‌స్టాప్, వైఎస్ఆర్ విగ్రహన్ని ఏర్పాటు, ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్, ఆసుపత్రి భవనము, సిసి రోడ్లు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు పనులను త్వరలో ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు తెలిపారు. వంద పడకల ఆసుపత్రికి 24 గంటలు విద్యుత్ సౌకర్యం ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. పట్టణంలో రోడ్డు వెడల్పు కార్యక్రమంలో ఏర్పాటు చేసిన సీసీ రోడ్డు సెంట్రల్ లైటింగ్ ప్రజలకు అందుబాటులో రావడం జరిగిందని త్వరలోనే ముఖ్యమంత్రి చేతుల మీదుగా కోట్లాది రూపాయలతో పలు అభివృద్ధి పనులను ప్రారంభోత్సవం చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి అవుకు మండల కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి, ఎంపీడీవో శివరామయ్య, ప్రభుత్వ వైద్యశాల సూపరిండెంట్ డాక్టర్ సుజాత, వైసీపీ జిల్లా ప్రచార కార్యదర్శి సిద్ధం రెడ్డి రామ్మోహన్ రెడ్డి సయ్యద్ సజ్జాత్ హుస్సేన్, 6వ వార్డు మెంబర్ కుమ్మరి సురేష్ బాబు ,బోయ పేట బూత్ కమిటీ కన్వీనర్ గౌండ సుబ్బయ్య,గౌండ కంబగిరి, రోడ్లు భవనం శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ హుస్సేన్, ఈవో ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి - బేతంచెర్ల

బేతంచెర్ల పట్టణం దుర్గాపేట కాలనీవాసి డీలర్ పాలకొల్లు శేఖర్ ద్విచక్ర వాహనంపై వెళుతుండగా డోన్ రోడ్డులో గల బేతేలు చర్చి దగ్గర హెచ్ కొట్టాల నుండి వస్తున్న ట్రాక్టర్ ఢీకొట్టడంతో తీవ్ర గాయాలైన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. గాయపడిన అతనిని స్థానికుల హుటాహుటిన బేతంచెర్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రధమ చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం అంబులెన్స్‌లో కర్నూలుకు తరలించారు. బేతంచెర్ల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఎన్నిక పట్ల హర్షం : యుటిఎఫ్

ప్రజాశక్తి-డోన్

ఏలూరులో జరిగిన యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిల్‌లో రాష్ట్ర సహాధ్యక్షుడుగా సురేష్ కుమార్, రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులుగా ఎం.వెంకట సుబ్బారెడ్డి మరొకసారి ఎన్నిక కావడం పట్ల యుటిఎఫ్ నేతలు హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం డోన్ యుటిఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో డోన్ అధ్యక్షులు బివై. సుబ్బారాయుడు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో యుటిఎఫ్ రాష్ట్ర కమిటీకి ఎన్నికైన సురేష్ కుమార్ ఎం.వెంకట సుబ్బారెడ్డి ఎన్నిక పట్ల మండల నాయకులు కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డోన్ అధ్యక్షులు బివై. సుబ్బారాయుడు మాట్లాడుతూ యుటిఎఫ్ ఎల్లప్పుడూ ఉపాధ్యాయుల సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తూ వస్తుందని తెలిపారు. యుటిఎఫ్ కార్యకర్తలు మరింత చైతన్యం కావాలని పేర్కొన్నారు. ఓపిఎస్ ఇచ్చేవరకు పోరాటం చేస్తుందన్నారు. ఉపాధ్యయులకు రావాల్సిన బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమ ంలో జిల్లా, మండల నాయకులు ప్రధాన కార్యదర్శి గోపాల్ ,లక్ష్మీకాంత రెడ్డి, సంజీవరెడ్డి ,సంజీవ రాయుడు, ఎం సుభాన్ భాష ,బాల రంగారెడ్డి ,లక్ష్మి నాయక్ ,భాస్కర్ రెడ్డి, సుజాత, లీలావతమ్మ, తదితరులు పాల్గొని హర్షం వ్యక్తం చేశారు.

రాష్ట్ర సహాధ్యక్షులు గా సురేష్ కుమార్,రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులుగా ఎం.వెంకట సుబ్బారెడ్డి ఎన్నిక పట్ల హర్షం వ్యక్తం చేస్తున్న డోన్ యుటిఎఫ్ నాయకులు

డోన్ అభివృద్ధి రాష్ట్రానికే ఆదర్శం

- ఏఈ నాగరాజు

ప్రజాశక్తి-డోన్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో డోన్ అసెంబ్లీ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు రాష్ట్రానికే ఆదర్శం అని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఏఈ నాగరాజు అన్నారు. మంగళవారం నాగరాజు మాట్లాడుతూ గతంలో అనేక పార్టీలు అనేక సంవత్సరాలు పరిపాలించిన డోన్‌లో సంక్షేమ పథకాలను సరిగ్గా అందించలేదని, ప్రస్తుతం మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి, పూలే బీసీ రెసిడెన్షియల్ పాఠశాల, డోన్ కూరగాయల కాంప్లెక్స్, పార్కులు, తదితర అనేక అభివృద్ధి పనులు చేపట్టారన్నారు. మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డికి బీసీ జాతీయ బీసీ సంక్షేమ సంఘం ద్వారా అభినందనలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సీసంగుంతల వైయస్సార్ పార్టీ సీనియర్ నాయకులు టి రామారావు,వైఎస్ఆర్ పార్టీ సీనియర్ నాయకులు రామదుర్గం శివారెడ్డి, కేశవ నాయుడు, బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు మల్లికార్జున స్వామి నారాయణ ప్రముఖ హార్మోనిస్టు మాస్టర్ కళా వెంకట్రావు బీసీ సంఘం నాయకులు ఎం పెద్దయ్య వెంకటాపురం పెద్దయ్య కొత్తకోట లక్ష్మీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఏఈ నాగరాజు

రైతన్నల ఆక్రందన ప్రభుత్వానికి పట్టదా? : బిసి



కరపత్రాలను పంపిణీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి

ప్రజాశక్తి - బనగానపల్లె

వైసీపీ ప్రభుత్వానికి అక్రమ కేసులు, కక్షసాధింపులు తప్ప కరువుతో అల్లాడుతున్న రైతుల అక్రందన పట్టడంలేదని మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి విమర్శించారు. మంగళవారం మండలంలోని మీరాపురం గ్రామాలలో మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి బాబు ష్యూరిటీ – భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఇంటింటికి వెళ్లి చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను వివరించి భవిష్యత్తు గ్యారెంటీ కరపత్రాలను పంపిణీ చేశారు. అంతకుముందు గ్రామానికి వచ్చిన మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డికి మాజీ సర్పంచ్ శివశంకర్ రెడ్డి, యాగంటి దేవస్థానం మాజీ చైర్మన్ బత్తుల బాలిరెడ్డి, బత్తుల భాస్కర్ రెడ్డి ఆర్సీ నాగిరెడ్డి నారాయణరెడ్డి కాటకవానికుంట బాలరాజు యాదవ్, పర్లపాటి చంద్ర యాదవ్, టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రజా వేదికను ఉద్దేశించి బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో రైతులకు సాగునీరు సరైన సమయంలో ఇవ్వడంలో ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఘోరంగా విఫలం అయ్యాడని విమర్శించారు. ఈ కార్యక్రమంలో టిడిపి బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దరాజుపాలెం భూషన్న, టిడిపి నాయకులు పసుపల బాల నాయుడు, నాగిరెడ్డి, బత్తుల గోపాల్ రెడ్డి, చెంచు బోయిన వెంకట రాముడు యాదవ్, టిడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, బీసీ అభిమానులు పాల్గొన్నారు.

టిడిపి పాలనలోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం : బిసి ఇందిరా

టిడిపి పాలనలోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి సతీమణి బీసీ ఇందిరా పేర్కొన్నారు. పట్టణంలోని గెస్ట్ హౌస్ ఏరియా నర్సింహారెడ్డి నాయి బ్రాహ్మణ కాలనీలలో బాబు ష్యూరిటీ – భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో బిసి ఇందిరా పాల్గొని ఇంటింటికి వెళ్లి చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షులు టంగుటూరి శీనయ్య, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు పక్కిరారెడ్డి, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు కృష్ణా నాయక్, పట్టణ ఉపసర్పంచ్ బురాను ద్దీన్ టిడిపి పట్టణ అధ్యక్షులు ఖాసింబాబు, టిడిపి మైనార్టీ సెల్ నియోజకవర్గం అధ్యక్షులు రాయలసీమ సలాం, యాగంటి పల్లె ఉపసర్పంచ్ బండి మౌళేశ్వర రెడ్డి ,వార్డు మెంబర్ లాయర్ నాగేంద్ర రెడ్డి, నాయకులు బొబ్బల రామ మద్దిలేటి రెడ్డి, ,టిప్ టాప్ కలాం, ఖాదర్ భాషా, ఎర్రబోలు పవన్ కుమార్ రెడ్డి కైప ఫక్కీరారెడ్డి, తదితరులు పాల్గొన్నారు. **నందికొట్కూరు :** నందికొట్కూరు మండలంలోని శాతనకోట గ్రామంలో నంద్యాల పార్ల మెంటు ఇంచార్జ్ మాండ్ర శివానందరెడ్డి, గౌరు వెంకట్ రెడ్డి పార్టీ ఆదేశాల మేరకు రాష్ట్ర ఎస్సీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ జయ సూర్య ఆధ్వర్యంలో మంగ ళవారం భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ మినీ మేనిఫెస్టోను వివరిస్తూ ప్రజలకు కరపత్రాలు ఇచ్చి అవగాహన కల్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు ని గెలిపించి రాష్ట్రానికి మేలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాండ్ర సురేంద్రనాథ్ రెడ్డి, నారాయణ, ఎంపిటిసి సుబ్బయ్య, ఆలిముద్దీన్, సలీం బాష, రామకృష్ణ, శివకుమార్ రెడ్డి, మాల నాగరాజు, వార్డ్ మెంబర్ నూరుద్దీన్, అజీస్, మహమూది ఖాద్రి, రవి తదితర టిడిపి నాయకులు పాల్గొన్నారు. **బేతంచెర్ల :** బేతంచెర్ల నగర పంచాయతీ 14, 16 వార్డు నందు బాబు ష్యూరిటీ– భవిష్యత్తు గ్యారెంటీ స్థానిక వార్డు నాయకులు మేకల నాగరాజు, రూబెన్, రామ్ గోపాల్, ఫయాజ్, ఆధ్వర్యంలో ఎర్రమనేని షేక్షావలి చౌదరి అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథులుగా నంద్యాల పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు పోలూరు వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొని టిడిపి మిని మేనిఫెస్టోను వివరించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ఉన్నం ఎల్ల నాగయ్య, టిడిపి సీనియర్ నాయకులు పోలూరు రాఘవరెడ్డి, మండల సమన్వయ కమిటీ చైర్మన్ ఉన్నం చంద్రశేఖర్, పట్టణ సమన్వయ కమిటీ చైర్మన్ ఉన్నం సుధాకర్, నియోజకవర్గ గౌరవ సలహాదారులు కాకర్ల తిరుమలేష్ చౌదరి, నియోజకవర్గ టిడిపి యువ నాయకులు మన్నె గౌతమ్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ జాకీరుల బేగ్, రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి రవీంద్ర నాయక్, నియోజకవర్గ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి వంశీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు. **ఆళ్లగడ్డ :** రానున్న సార్వత్రిక ఎన్నికల్లో టిడిపిని గెలిపించాలని ఆళ్లగడ్డ తాలూకా టిడిపి యువ నాయకులు భూమా జగద్విఖ్యాత్ రెడ్డి కోరారు. ఆళ్లగడ్డ పట్టణంలోని కుద్బా వీధి, బీగాల వీధి, సత్రం వీధిలో బాబు ష్యూరిటి భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి వెళ్లి కరపత్రాలను అందించి తెలుగుదేశం పార్టీని ఆదరించాలని కోరారు. భవిష్యత్తు గ్యారెంటీ అనే కార్యక్రమం ద్వారా తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి కుటుంబానికి బంగారు భవిష్యత్తు చూపించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ హుస్సేన్ బాషా, మాజీ జెడ్పిటిసి చాంద్ బాషా, తెదేపా నాయకులు అనంత రామ సుబ్బారెడ్డి, గుండా మణి, ఎయిర్టెల్ శేఖర్ రెడ్డి, కాంట్రాక్టర్ నన్నెబై గారి జిలాని, భాస్కర్ యాదవ్, చింతకుంట్ల రామశేఖర్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భవిష్యత్తు గ్యారెంటీ కరపత్రాలను పంపిణీ చేస్తున్న బీసీ ఇందిరా

ఆళ్లగడ్డ లో ప్రచారం నిర్వహిస్తున్న భూమా

అభివృద్ధి పనులను మంత్రి బుగ్గన ప్రారంభం

రంగాపురంలో నిర్మించే ఆలయ ముఖ ద్వార పనుల పరిశీలను పరిశీలిస్తున్న మంత్రి బుగ్గన

5వ పేజీ తరువాయి..

ఏపీఐఐసీ డైరెక్టర్ బోరెడ్డి పుల్లారెడ్డి, ప్యాపిలి వైసీపీ మండల అధ్యక్షులు బొర్రా మల్లికార్జునరెడ్డి, ప్యాపిలి జెడ్పీటీసీ శ్రీరామ్ రెడ్డి,గజేంద్ర,మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మెట్టు వెంకటేశ్వరెడ్డి, డోన్ మార్కెట్ యార్డ్ చైర్మన్ రాజా నారాయణమూర్తి, దిలీప్ చక్ర వర్తి,మైనారిటీ సంక్షేమ అధికారి సబిహా పర్వీన్, తహసిల్దార్ చంద్రశేఖర వర్మ, ఎంపీడీవో ఫజల్ రహిమాన్, పిఆర్ ఏఈ ప్రభాకర్ రెడ్డి,సర్పంచ్ లక్ష్మి దేవి, భువనేశ్వర్ రెడ్డి, బోరెడ్డి రాము, ప్రభాకర్ రెడ్డి,మత్తు బాబు,మస్తాన్ ఖాన్, నిజాం, హుస్సేన్, షేక్ హుస్సేన్,రఘు,పోదొడ్డి కృష్ణ మూర్తి,విగ్గు, సాగర్,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

రూ.50 కోట్లతో మద్దిలేటి నరసింహ స్వామి క్షేత్రాభివృద్ధి : మంత్రి

బేతంచెర్ల : రూ.50 కోట్లతో శ్రీ మద్దిలేటి నరసింహస్వామి క్షేత్రాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ వెల్లడించారు. ఆర్.ఎస్ రంగాపురం గ్రామంలో రూ.2.75 కోట్లతో గ్రానైట్‌తో నిర్మించనున్న ఆలయ ముఖ ద్వార పనులకు సంబంధించి ఆయన అధికారులతో సమీక్షించారు. టిటిడి తరహాలో అభివృద్ధి చేస్తుండడం, జాతీయ నిర్మాణం చేపడుతుండడం వల్ల రహదారిని ఆనుకుని ఉన్న దుకాణదారుల ఉపాధికి ఎటువంటి ఇబ్బంది రానీయమని మంత్రి ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మద్దిలేటి స్వామి ఆలయ ఈవో పాండురంగా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఐడీటీఆర్ ప్రాజెక్టును పరిశీలించిన మంత్రి బుగ్గన

డోన్ : మండల పరిధిలోని కొత్తకోట గ్రామం దగ్గర ఐడీటీఆర్ ప్రాజెక్టు నిర్మాణ పనులను రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి బుగ్గన మాట్లాడుతూ రూ.19 కోట్లతో చేపడతున్న అంతర్జాతీయ డ్రైవింగ్ శిక్షణ,పరిశోధన సంస్థ అందుబాటులోకి వస్తే యువతకు కనీసం రూ.30 వేలతో మంచి ఉద్యోగాలు కల్పించవచ్చున్నారు. జనవరి మొదటి వారంలోగా ఆఫీస్ భవనం పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు ఆర్థిక మంత్రి ఆదేశాలిచ్చారు. రాళ్లను పేల్చే దశలో ఉన్న కీలక పనులు సత్వరమే పూర్తి చేయాలన్నారు. ట్రాక్‌తో సహా కీలక పనులను పూర్తి చేయడం కోసం మానవ వనరులను పెంచుకోవాలన్నారు. జిల్లా పరిషత్ ఛైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి,అధికారులు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన

మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆర్థర్

వైద్య సదుపాయాలపై ఎమ్మెల్యే సమీక్ష

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్

నందికొట్కూరు పట్టణంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం అభివద్ధి కమిటీ సమావేశంలో మంగళవారం నందికొట్కూరు శాసనసభ్యులు తొగురు ఆర్థర్ పాల్గొని, వివిధ అభివృద్ధి కార్యక్రమాల గురించి, ప్రజలకు అందుతున్న వైద్య సదుపాయాలు, కావలసిన సౌకర్యాలు తదితర విషయాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో నందికొట్కూరు మున్సిపల్ కమిషనర్ కిషోర్, ఎంపీడీవో శోభారాణి, వైద్యశాల అభివృద్ధి కమిటీ సభ్యులు, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ తపాలా ఉద్యోగుల నిరసన

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

పట్టణంలోని తపాలా శాఖ కార్యాలయం వద్ద మంగళవారం జాతీయ గ్రామీణ తపాలా ఉద్యోగుల సంఘం పిలుపుమేరకు గ్రామీణ డాక్ సేవక్ (ఈ డి ఉద్యోగులు) సమ్మెలో పాల్గొన్నారు. ఈడి ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, 8 గంటల పని, పెన్షన్, గ్రాట్యుటీ తదితర సౌకర్యాలను కేంద్ర ప్రభుత్వం వెంటనే కల్పించాలని డిమాండ్ చేస్తూ నిరవధిక సమ్మెలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ తపాల ఉద్యోగులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు నేరుగా సంక్షేమ పథకాలు : చైర్మన్

ప్రజాశక్తి-డోన్

వైసీపీ ప్రభుత్వంలో అర్హత ఉన్న ప్రతి ఒక్క లబ్ధిదారునికీ నేరుగా సంక్షేమ పథకాలు అందజేస్తున్నామని డోన్ మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ పేర్కొన్నారు. మంగళవారం డోన్ పట్టణంలోని సుందర్ సింగ్ కాలనీ పరిధిలో 12వ సచివాలయం కు సంబంధించిన 20,21 వార్డుల నందు వై ఏపి నీడ్స్ జగన్ నిర్వహించారు. ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో ప్రజలకు అనేక సంక్షేమ పథకాల అందించిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. వచ్చే ఎన్నికలలో ప్రజల ఆలోచించి అభివృద్ధి చేసిన వారికే పట్టం కట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటరామిరెడ్డి,మున్సిపల్ వైస్ చైర్మన్ జాకీర్ హుస్సేన్,పట్టణ జేసీఎస్ కన్వీనర్ కురుకుంద హరి,కౌన్సిలర్లు కళావతి,సాదిక్,సచివాలయ కన్వీనర్ పెద్దయ్య, గృహసారథులు, మెప్మాసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్

సమ్మెలోకి అంగన్‌వాడీలు

5వ పేజీ తరువాయి..

అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలని డిమాండ్ చేశారు. **నందికొట్కూరు టౌన్ :** పట్టణంలోని పొట్టి శ్రీరాములు విగ్రహం దగ్గర రిలే నిరాహార దీక్షలను పి మదర్ బి అధ్యక్షతన చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షుడు యేసురత్నం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఎం నాగేశ్వరరావు, సిఐటియు పట్టణ కార్యదర్శి టి గోపాలకృష్ణ సంఘీభావం తెలిపి మాట్లాడారు. సిఐటియు మండల కార్యదర్శి నాగన్న అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ నాయకులు తదితరులు పాల్గొన్నారు. **బండి ఆత్మకూర్‌లో** తాసిల్దార్ కార్యాలయం ఎదుట అంగన్వాడి కార్యకర్తల ఆధ్వర్యంలో నిరవధిక సమ్మెను చేపట్టారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకురాలు వెంకటరమణమ్మ, వసంత ఆనందమ్మ, సిఐటియు మండల కార్యదర్శి రత్నమయ్య, సిఐటియు నాయకులు రాజు తదితరులు మాట్లాడారు. **శ్రీశైలం ప్రాజెక్ట్ :** సున్ని పెంటలోని అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ స్వామి రెడ్డి భవన్ నుండి ర్యాలీగా తాసిల్దార్ కార్యాలయం వరకు వెళ్లి అనంతరం ధర్నా చేసి తాసిల్దారు రాజేంద్రసింగ్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా అంగన్వాడి వర్కర్స్ అధ్యక్షురాలు కాశమ్మ,పివి. రమణమ్మ, శోభారాణి,బసవేశ్వరి,జయమ్మ, జ్యోతి శ్రీశైలం వరలక్ష్మి, శివమ్మలు మాట్లాడారు. **గడివేములలో** తహశీల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలిపి విజ్ఞాపన పత్రాలు అందజేశారు. అనంతరం అంగన్వాడి యూనియన్ మండల నాయకులు, అధ్యక్ష కార్యదర్శులు వసంతమ్మ, రామ్ చెన్నమ్మ తదితరులు మాట్లాడారు. **కొలిమిగుండ్లలో** స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి పోలీస్ స్టేషన్ బస్టాండ్ మీదుగా తాసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి తాసిల్దార్ కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్ష కూర్చున్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకుడు దావీదు తదితరులు మాట్లాడారు. **కొత్తపల్లి :** తహసిల్దార్ కార్యాలయం ముందు టెంట్ వేసి నిరసన తెలిపారు. సమ్మెకు ఎపి వ్యకాసం జిల్లా సహాయ కార్యదర్శి ఎన్ స్వాములు, కెవిపిఎస్ జిల్లా నాయకులు ఎన్ సంపత్, ఎంఆర్పిఎస్ నాయకులు రాజు మద్దతు తెలియజేశారు. జిల్లా నాయకురాలు హరిత కొత్త పల్లి దుద్యాల సెక్టార్ నాయకురాలు నాగమణి, రాజమ్మ తదితరులు పాల్గొన్నారు. **మిడుతూరు :** తాసిల్దార్ కార్యాలయం ముందు చేపట్టిన దీక్షలో ఐక్య కార్మిక సంఘాల నాయకులు పి పకీర్ సాహెబ్, రఘురామమూర్తి, రమేష్ బాబు, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు డి సుబ్బమ్మ, జి లక్ష్మి కుమారి పాల్గొని మాట్లాడారు. అంతకుముందు ప్రభుత్వానికి విజ్ఞాపన పత్రాలు అందజేశారు. వ్యకాస మండల అధ్యక్షులు టి ఓబులేష్, సుజ్ఞానం, సిఐటియు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు. **చాగలమర్రి :** స్థానిక అడ్డవాగు అంబేద్కర్ సర్కిల్ వద్ద సిఐటియుసి నాయకురాలు సంజమ్మ, పద్మ,నాగమణి ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ చంద్రకళ, సుజాత ఇందుమతి, వహీదాల ఆధ్వర్యంలో సమ్మె చేపట్టారు. **టిడిపి సంఘీభావం :** స్థానిక కేరళ ఆసుపత్రి ఎదురుగా ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్దనిరవధిక సమ్మె చేస్తున్న అంగన్వాడీలకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు ఎంఎస్ అన్సర్ బాష ఆధ్వర్యంలో టిడిపి నాయకులు కొలిమి హుస్సేన్ వల్లి, ముల్లా అజీమ్ , ముల్లా గఫార్, ఆలంశ గారి హనీఫ్ ఖలీల్, అబ్దుల్లా ,జిలేబి షరీఫ్ రియాజ్ ,ఆకుల ఇర్షాద్ , వల్లి కొలిమి సోను ,వీరం రెడ్డి భాస్కర్ రెడ్డి ప్రజా సంఘాల నాయకులు గుత్తి నర్సింహులు ఈ మహబూబ్ బాషాలు సంఘీభావం తెలిపారు. **బనగానపల్లె రూరల్ :** అంగన్వాడి యూనియన్ మండల నాయకులు, అధ్యక్ష కార్యదర్శులు రోజా రమణి, సిఐటియు మండల అధ్యక్షులు వెంకటసుబ్బయ్యల ఆధ్వర్యంలో ఎంపీడీవో ఆఫీసు ముందు నిరసన చేపట్టారు. ముఖ్య అతిథిగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఎల్లయ్య పాల్గొని మాట్లాడారు. **జూపాడుబంగ్లా మండలంలో..** తహశీల్దార్ కార్యాలయం వద్ద సెక్టార్ నాయకురాలు పద్మావతమ్మ అధ్యక్షతన నిరవధిక సమ్మె నిర్వహించారు. ముఖ్య అతిథులుగా సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎ. ఏసురత్నం, అంగన్వాడి వర్కర్స్ యూనియన్ నాయకురాలు వెంకటరమణమ్మ ప్రసన్న, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు కర్ణ, హాజరై మాట్లాడారు. **ఆళ్లగడ్డ:** సిఐటియు జిల్లా కార్యదర్శి బాల వెంకట్, ఏపీ అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు రాజ్యలక్ష్మి, సిఐటియు ఆళ్లగడ్డ పట్టణ కార్యదర్శి రమేష్ బాబుల ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం ముందు టెంటు వేసి నిరసన దీక్ష చేపట్టారు. **పాణ్యం :** మండలంలో బస్టాండ్ వద్ద నిరవధిక సమ్మెను సెక్టార్ నాయకురాలు వెంకటమ్మ అధ్యక్షత నిర్వహించారు. ముఖ్య అతిథులుగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గౌస్, అంగన్వాడి వర్కర్స్ యూనియన్ నాయకురాలు శ్యామ లమ్మ మరియమ్మ, ప్రభావతమ్మ, అనసూయ, ఆదిలక్ష్మి, ప్రభాతము పాణ్యం మండల సీఐటీయూ, కార్యదర్శి కె భాస్కర్ పాల్గొని మాట్లాడారు. విద్యార్థి, యువజన, ప్రజా సంఘాల నాయకులు ఎస్ఎఫ్ఐ ప్రతాప్, సమాజ్ వాది పార్టీ జిల్లా అధ్యక్షుడు శివ కృష్ణ, యాదవ్ , ఆటో యూనియన్ నాయకుడు నాగరాజు, తదితరులు పాల్గొన్నారు. **డోన్ :** స్థానిక ఎమ్మార్వో కార్యాలయం ఎదుట సిఐటియు ఆధ్వర్యంలో అంగన్‌వాడీలు సమ్మెను ప్రారంభించారు. అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు జి.షేభారాణి, సిఐటియు జిల్లా కార్యదర్శి టి.శివరాంలు మాట్లాడుతూ సమస్యలు పరిష్కరించకుంటే 2024లో వైసిపి ప్రభుత్వానికి పతనం తప్పదని హెచ్చరించారు. అనంతరం నిరసన శిబిరాన్ని యుటిఎఫ్ రాష్ట్ర మాజీ గౌరవ అధ్యక్షులు ఎన్.నరసింహుడు, జిల్లా నాయకులు బి.మాణిక్యం శెట్టి, బివై.సుబ్బ రాయుడు, సుంకన్న, సుమన్, శంషాద్ బేగం, ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి కోయిలకొండ నాగరాజు, పెన్షనర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు సుబ్బరాయుడు, విశ్వేశ్వరయ్య, ఆవాజ్ కమిటీ నాయకులు అక్బర్ బాషా, డివైఎఫ్ఐ మండల అధ్యక్ష,కార్యదర్శులు హబీబ్ భాష, నక్కిహరిలు సందర్శించి సమ్మెకు సంఘీభావం ప్రకటించి మాట్లాడారు. కార్యక్రమంలో సిఐటియు పట్టణ, మండల అధ్యక్షులు నక్కిశ్రీకాంత్, పి.రామాంజ నేయులు, కోశాధికారి నాగమద్దయ్య, అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ నాయకురాళ్లు సులోచన,రహమద్ బి, సుమలత, నాగలక్ష్మి, గుల్జార్, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు. **పగిడ్యాల :** పగిడ్యాలలోని మండల రెవెన్యూ అధికారి కార్యాలయం ముందు అంగన్‌వాడీలు రిలే దీక్షలు చేపట్టారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కే భాస్కర్ రెడ్డి, మండల అధ్యక్షులు రామకృష్ణ, అంగన్వాడీ నాయకులు షాజిదా, కుర్షిది బి, రాములమ్మ, నాగమణి,వరలక్ష్మి, ప్రభావతి, పద్మమ్మ పాల్గొన్నారు. కెవిపిఎస్ జిల్లా నాయకురాలు ఉషేనమ్మ, వ్యకాసం జిల్లా నాయకురాలు ఈశ్వరమ్మలు దీక్షకు మద్దతు తెలిపారు. **బనగానపల్లె :** అంగన్వాడీల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎల్లయ్య డిమాండ్ చేశారు. అంగన్వాడి వర్కర్లు, హెల్పర్లు నిరవధిక సమ్మె చేపట్టారు. సిఐటియు డివిజన్ కార్యదర్శి జేవి సుబ్బయ్య, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ బనగానపల్లె ప్రాజెక్టు కార్యదర్శి రోజా రమణి, అంగన్వాడి వర్కర్లు పాల్గొన్నారు. **సంజామల:** మండల కేంద్రంలోని పాత ఎండిఓ ఆఫీస్ అవరణంలో అంగన్వాడీ యూనియన్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీలు నిరవధిక సమ్మె చేపట్టారు. ఈ సమ్మె యూనియన్ మండల అధ్యక్షురాలు సుజాత అధ్యక్షతన వహించారు. సిఐటియు జిల్లా నాయకులు ఎం.సుధాకర్, అంగన్వాడి నాయకులు డైనమ్మ, సువర్ణ, లక్ష్మీదేవి, బేబీ, అంగన్వాడి కార్యకర్తలు, అయాలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎం నాగేశ్వర రావు, నాయకులు

కొలిమిగుండ్లలో..

పాములపాడులో.. అంగన్వాడీలకు మద్దతు తెలుపుతున్న టిడిపి నేతలు

మిడుతూరులో.. నిరసన చేస్తున్న అంగన్వాడీలు

పాణ్యం : మాట్లాడుతున్న నాయకులు

పగిడ్యాల : మాట్లాడుతున్న నాయకులు

సమస్యల పరిష్కారానికి రేపటి నుండి ఆశాలు ధర్నా

5వ పేజీ తరువాయి..

ఆశాడే జరిగిన అనంతరం వారు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ భార్గవికి వినతి పత్రాన్ని అందజే శారు. అనంతరం వారు మాట్లాడారు. సిపిఎం మండల ప్రధాన కార్యదర్శి ఆర్.ఈశ్వరయ్య, ఆశావర్కర్లు జి.మాధవి, రామాంజనమ్మ, శాంతమ్మ, కళావతి, తదితరులు పాల్గొన్నారు. **బుగ్గాని పల్లె గ్రామ హెల్త్ సెంటర్‌లో..** సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వై ఎల్లయ్య, సహాయ కార్యదర్శి సహాయ కార్యదర్శి వైబి వెంకటేశ్వర్లు, ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ బేతంచర్ల సిఐటియు పట్టణ ప్రధాన కార్యదర్శి ఎన్. నాగేంద్రమ్మ, నాయకురాలు సరోజమ్మ, లక్ష్మీదేవి, రుతమ్మ, మల్లేశ్వరి, రమణమ్మ, మున్ని, నసీమా, చిత్ర తదితరులు డాక్టర్ బివిఎన్ గాయత్రికి వినతి పత్రం అందించారు. డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎం. మధు శేఖర్ ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు. **మిడుతూరు :** మండలంలో కడు మూరు, తలమూడి డాక్టర్లకు మండల ఆశ వర్కర్ యూనియన్ ప్రెసిడెంట్ జి నాగమణి, మిడుతూరు మండల సిఐటియు సహాయ కార్యదర్శి వెంకట శివుడు వినతి పత్రాలు అందజేశారు. **గడివేముల :** సిఐటియు మండల అధ్యక్షురాలు చెన్నమ్మ, ఆశ వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి కృష్ణవేణి తదితరులు ఆశలకు కనీస వేతనం ఇవ్వాలని స్థానిక వైద్య అధికారులకు వినతి పత్రాలను అందజేశారు. **పాణ్యం :** సిఐటియు నాయకులు భాస్కర్‌లు తదితరులు మద్దూరు పిహెచ్‌సి డాక్టర్‌కు అభిషేక్‌కు సమస్యలతో కూడిన వినతి పత్రం సమ ర్పించారు. సుబ్బరత్నమ్మ, సుశీలమ్మ,సునంద, లీల పాల్గొన్నారు. **పగిడ్యాల :** ఆశా వర్కర్స్‌కు కనీస వేతనాలు చెల్లించి, పని భారం తగ్గించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కే భాస్కర్ రెడ్డి, మండల అధ్యక్షులు రామకృష్ణ డిమాండ్ చేశారు. పగిడ్యాల పిహెచ్‌సిలో వైద్యాధికారి మోహన్‌కు సిఐటియు ఆధ్వర్యంలో ఆశా వర్కర్లు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆశా వర్కర్లకు ప్రభుత్వ సెలవులు, గ్రూపు ఇన్సూరెన్స్ సౌకర్యం, సంక్షేమ పథకాలు అమలు చేయాలన్నారు. ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరిం చాలని ఈనెల 14, 15వ తేదీల్లో నంద్యాల కలెక్టరేట్ ఆఫీస్ ముందు వంటావార్పుతో 36 గంటల ధర్నా చేపడుతున్నట్లు తెలిపారు. యూనియన్ నాయకులు సావిత్రమ్మ, పుష్పావతి, శ్యామలమ్మ, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

నేటి నుంచి తెలుగు గంగకు నీటి విడుదల

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

ఆళ్లగడ్డ ప్రాంతంలోని తెలుగు గంగ ప్రధాన కాలువకు ఈనెల 13 నుంచి 20వ తేదీ వరకు నీటిని విడుదల చేయనున్నట్లు ఎమ్మెల్యే కార్యాలయ వర్గాలు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. శాసనసభ్యులు గంగుల బిజేంద్రారెడ్డి, రాష్ట్ర జల వనరుల శాఖ ప్రభుత్వ సలహాదారులు గంగుల ప్రభాకర్ రెడ్డిల చొరవతో నీటిని విడుదల చేయడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా వెలుగోడు రిజర్వాయర్ నుంచి 2000 క్యూసెక్కుల నీటిని సాగునీటి కోసం నేటి నుంచి నీటిని విడుదల చేయడం జరుగుతుందన్నారు. రైతులు నీటిని వృధా చేయకుండా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

మహారాజ శ్రీ గౌరవనీయులైన ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు :: నంద్యాల

O.S. NO.969/2019

M. మహేష్ .... వాది

వర్సెస్

1) పఠాన్ రషీద్ ఖాన్

2) పఠాన్ జమ్రుత్ ఖాతు .... ప్రతివాదులు

1వ ప్రతివాది

పఠాన్ రషీద్ ఖాన్, తండ్రి. పఠాన్ నూరుల్లా ఖాన్

H.No.7-80-D13, నంద్యాల టౌన్ నంద్యాల జిల్లా

.... ప్రతివాదులు

1వ ప్రతివాదికి దావా సమన్లు

పై దావా నందు వాది, ప్రతివాది పై దావా దాఖలు చేసి ఉండి. ప్రతివాది అయిన మీకు కోర్టు ద్వారా పోస్టు ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపించినను మీరు ఉద్దేశపూర్వకంగా తీసుకోనందున కోర్టు వారి ఉత్తర్వుల మేరకు తేదీ 21-12-2023న ఉదయం. 10-30 గంటలకు మీరు గానీ మీ తరపు వకీలు గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. మీరు హాజరుకాని పక్షంలో మీ పరోక్షంగా తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

వాయిదా తేదీ. 21-12-2023

ఇట్లు

D. ప్రతాపరెడ్డి

వాది పరం అడ్వకేట్

నంద్యాల.